VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702876

సంపుటి 18 సంచిక 228] విజయవాడ 23—11—1968 శనివారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

	దినపత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు		
	ఏజెంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు 44-00	....	రు 58-00
6 నెలలకు	రు 22-00	....	రు 29-00
3 నెలలకు	రు 11-25	....	రు 14-50
నెలకు	రు 3-75	....	రు 5-00

కండ్లకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింప చేయును

దర్బారు కాటుక

(రిజిష్టర్డు)

ఉత్పత్తిదారులు · రాంబీర్ అండ్ కో., బొంబాయి-4

దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

ఆంధ్రప్రదేశ్‌లోని దుర్భిక్ష ప్రాంతాలకు రు 12.5 కోట్ల కేంద్రసాయం

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఎం.వి. భద్రం ప్రశ్నకు రాజ్యసభలో మంత్రి షిండే జవాబు

నరబలికి పాల్పడ్డ వారిపై తీవ్రచర్యలు

—లోక్‌సభలో చవాన్ హామీ

న్యూఢిల్లీ నవంబరు 22

నరబలికి పాల్పడ్డవారిపై ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోగలదని నేడు లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి హామీ యిచ్చారు.

ఈ సంఘటనలు జరిగిన చోట్ల దర్యాప్తు జరిపించడంపట్ల రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్య వైఖరితో వున్నాయని పలువురు సభ్యులు నిరసన తెలియచేశారు.

"ఈ విషయంలో చట్టం ఉదారంగా వుంటే దానిని యింకా పరిష్కరించి వుంటదానికి తగు చర్యలు తీసుకొంటాము" అని చవాన్ అన్నారు.

రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నరబలి యిచ్చినవారిని పురి తీస్తారా లేదా అని హేమ్‌దారువా ప్రశ్నించారు.

మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా గట్టిగా ప్రభుత్వం పోరాడవలసి వుందన్న చవాన్ జవాబు హేమ్‌దారువాను సమ్మిండలేక పోయింది.

ఈ హత్యలకు సాంప్రదాయక మూఢ విశ్వాసాలు కారణంగాదని, ప్రభుత్వ జడత్వమే కారణం అని హేమ్‌దారువా అన్నారు.

ఈ సంఘటనలు చాలా దిగ్భ్రాంతి కలిగించేవేకాక, మొత్తం దేశంయొక్క చైతన్యానికే వ్యతిరేకమైనవన్న ఎడోడియోతో తను ఏకీభవిస్తున్నానని అన్నారు.

రాజస్థాన్‌లోని ఉదయపూర్, మధ్యప్రదేశ్‌లోని రాయిపూర్, ఉత్తరప్రదేశ్‌లోని దెవోరియాలలో పై సంఘటనలు జరిగినట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని అన్నారు.

నరబలులకు బాధ్యులైన వారిని విచారించడానికి వీలుగా సీనియర్ పోలీసు అధికారులచే దర్యాప్తు జరిపించవలసిందిగా ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చామని హోంమంత్రి చెప్పారు.

నేరం అసలు కారణ మేమిటో విచారించవలసిందిగా ఆదేశించామని అన్నారు.

ఉదయపూర్ కేసుపై రెండురోజులలోపలనే పోలీసులకు తెలియచేయగా, అనేక వారాలకుగూడా చర్యతీసుకోలేదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్య వైఖరితో వుంటున్నాయనీ ఇందుకు కేంద్రం తోడ్పాటు చేసుకొని అవసరమైనచర్యలు తీసుకోమని యెందుకు సలహా యివ్వరని పటోడియా అన్నారు.

రాజస్థాన్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందనీ నరబలికి కారణమైనవారిని అరెస్టు చేసి కోర్టులముందు వుంచబడ్డారనీ చవాన్ చెప్పారు.

బలి యివ్వబడిన బాలుని తల్లిదండ్రులకు తగిన నష్టపరిహారం యిచ్చే బదులు "బహుమతిగా" ప్రవాని వెయ్యిరూపాయలు ఎందుకు ఇస్తుందని పటోడియా ప్రశ్నించారు.

ఇది నష్టపరిహారం ఇవ్వడం అన్న సమస్యగాదనీ ఆ బాలుని తల్లిదండ్రులకు సానుభూతి చూపించాలన్న ఉద్దేశంతోనే ప్రవాని ఈ డబ్బు ఇచ్చారని చవాన్ అన్నారు.

దెవోరియా సంఘటనపై సక్రమంగా చర్యలు జరుగకపోతే తాను తప్పకజోక్యం చేసుకొంటానని వాజ్‌పాయ్‌కి చవాన్ హామీ ఇచ్చారు.

ఇవి ఉత్తర రాష్ట్రాలలో జరిగాయి గాబట్టి వీటికి జనసంఘం ప్రవాహాలకు ఏదైన సంబంధం వున్నదా అని శ్రీ కె. నారాయణరావు ప్రశ్నించగా జనసంఘం యితర సభ్యులు నిరసన తెలియచేశారు

స్పీకర్ విమర్శ

దీనిపై స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి తోడ్పాటు చేసుకొంటూ యిది మొత్తం దేశానికే అవమానమైనదనీ, కాబట్టి పార్టీ - పిల్లి బయటికి తీసుకురావద్దనీ, భారతదేశం ప్రజాస్వామ్యవాదులు విదేశాలలో తీవ్ర కళంకం ఏర్పడిందని అన్నారు.

హిరేన్ సూటిప్రశ్న

నరబలులు, దేశంలోని సనాతనాచారపునరుద్ధరణ పోరణులా లేక కొంతమంది వ్యక్తుల వివరీత చర్యలు కారణమా అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ అడిగారు.

ఇవి ఉన్మత్త చర్యలు అని భావిస్తున్నానని, వీటిని జాగ్రత్తగా యెదుర్కోవాలని అన్నారు.

చెరకుదర వివాదంపై త్వరలో కేంద్రం ప్రకటన

హైదరాబాద్, నవంబరు 22

ఆంధ్రప్రదేశ్‌లో వందదాన ఉద్యమంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి చెరకు దర విషయమై కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రకటనచేయవచ్చునని నేడిక్కడ తెలియచేసింది.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కలుసుకొని చెరకు దర విషయమై ప్రభుత్వం యిచ్చిన సలహాలకు మిల్లర్లు పాటించలేదని వివరించారు.

అందుచే ఈ విషయమై కేంద్రం ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు.

సమ్మెవల్ల తంతి, తపాలా శాఖకు రు. 32 లక్షల నష్టం

న్యూఢిల్లీ, నవంబరు 22

సెప్టెంబరు 19 కేంద్ర ఉద్యోగుల సమ్మె వలన తంతి - తపాలాశాఖకు రు 32 లక్షల నష్టం వచ్చిందని నేడు రాజ్యసభలో కమ్యూనికేషన్ల సహాయమంత్రి శ్రీ ఎ. కె. గుప్తాల్ తెలిపారు.

సమ్మె సందర్భంగా అత్యవసర ఏర్పాట్లు చేయడానికి రు 4.5 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు.

రక్షిత కౌలు దార్లకు భూమిపై యాజమాన్యం

హైదరాబాదు, నవంబరు 22

తెలంగాణా ప్రాంతంలోని రక్షితకౌలు దార్లు, తాము సాగుచేస్తున్న భూములకు గత ఆగస్టు 15 వ తేదీ నుంచి యజమానులు అవుతారని నేడిక్కడ రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు తెలిపారు.

తెలంగాణాలో 3 లక్షలమంది రక్షిత కౌలుదార్లు ఉన్నారు.

కౌలుదారునిచేతిలోనున్న స్వంతపట్టా భూమి కౌలుభూమి కలిసి ఒక కుటుంబ కమతం కన్నా మించి ఉండకూడదు. భూమిని ఎవరు సాగుచేస్తున్నారనే విషయంపైకూడ పైకప్పు ఆధారపడి ఉంటుంది.

కౌలుదారుకు భూమినియ్యిన తరువాత పట్టాదారునికి తగిన పరిహారం చెల్లించి భూమి తిరిగి తన్నుకు తక్కువ ఉండకూడదు.

తెలంగాణా కౌలుదారు చట్టంలో సెక్షన్ 330 క్రిందనున్న పై పరతులు సంతృప్తికరంగా లేనిచో తాను సాగు చేసుకుంటున్న భూమికి కౌలుదారు యజమాని కాలేడు.

రాజస్థాన్‌కు కేంద్ర సహాయం

రాజస్థాన్‌లో కరువు నివారణకు కేంద్రం రు. 9 కోట్లు సహాయం చేశామని రాజ్యసభలో రాజస్థాన్ వర్షాభావ ప్రాంతాల్లో పర్యటించిన పరిశీలక బృందం సిఫార్సుచేసినట్లు చెప్పారు.

ఈ పరిశీలక బృందంలో వివిధ మంత్రులు, ప్రణాళికా సంఘ సభ్యులు ప్రాతినిధ్యం వహించారని మంత్రి అన్నారు.

రాజస్థాన్ కరువు పనులకు 9 కోట్ల సహాయం అందజేత

న్యూఢిల్లీ, నవంబరు 22

ఆంధ్రప్రదేశ్‌లోనివర్షాభావప్రాంతాలలోపర్యటించిన కేంద్ర ప్రభుత్వ బృందం రు. 12.5 కోట్లు ఆంధ్రకు సహాయంగా యివ్వాలని సిఫార్సు చేసిందనీ, అందులో ఇప్పటికే రు 7.5 కోట్లు ఆంధ్రకు కేంద్రం యిచ్చిందని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యం. వి. భద్రం ప్రశ్నకు నేడు రాజ్యసభలో వ్యవసాయ శాఖ స్టేటు మంత్రి శ్రీ షిండే సమాధానం చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో కరువు నివారణకు కేంద్రం ఎంత మొత్తం సహాయం యిచ్చిందని భద్రం ప్రశ్నించారు.

ఆగస్టు, సెప్టెంబరు మొదటి భాగంలో ఆంధ్రలో వర్షాభావ పరిస్థితులు వున్నాయనీ కాని సెప్టెంబరు మధ్యానంతరం వివిధ ప్రాంతాలలో వర్షాలు కురిసినందువల్ల పరిస్థితి గణనీయంగా మారిందనీ మంత్రి చెప్పారు.

రాజస్థాన్‌లో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎరువులను సరిహద్దుగుండా పాకిస్థాన్‌కు తీసుకుపోయి కారు చౌకగా రు 10/ లకు 15/ లకు అమ్ముకున్నారని జనసంఘ సభ్యుడు డాక్టర్ భాయ్ మహావీర్ చేసిన ఆరోపణకు ఆధారంలేదని షిండే వివరించారు.

రాజస్థాన్ ప్రభుత్వం ఈ అంశాన్ని ధృవీకరించలేదనికూడా మంత్రి అన్నారు.

జెరూసలెంలో బాంబు ప్రేలుడు

9 మంది మృతి

జెరూసలెం, నవంబరు 22

పశ్చిమ జెరూసలెంలోని బాగా వత్తిడిగా నున్న హురగాయల మార్కెట్టువద్ద శక్తివంతమైన బాంబు ఒకటి నేడు ప్రేలింది.

ప్రేలుడు ఫలితంగా 9 మంది మృతిచెందారని, 50 మంది గాయపడ్డారని, అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

జెరూసలెంలో సగభాగం గతంలో జోర్డాన్ ఆధిపత్యంక్రింద ఉంది. ఆ భాగాన్ని ఇజ్రాయల్ ఆక్రమించుకున్న అనంతరం యింత పెద్దయెత్తున ఎప్పుడూ ప్రమాదం జరగలేదు.

'లిటిగెంటు' పద్ధతుల ద్వారా సంస్థకుద్రోహంతలపెట్టినవ్యక్తి

శ్రీ రాజగోపాలరావు ఆరోపణలకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం ఖండన

విజయవాడ, నవంబరు 22

విశాలాంధ్ర సంస్థలకు సంబంధించిన నిధులను స్వప్రయోజనానికివినియోగించుకొని-పైగా సంస్థలలోతనకుగలపదవులను అట్టిపెట్టుకొనేందుకు గ్రామాల్లో పరపతి సంఘాల ప్రెసిడెంట్లు అవలంబించే "లిటిగెంటు" ఎత్తుగడలను శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు చేపట్టారు. ఆయన తలపెట్టిన విద్రోహం నుండి విశాలాంధ్రసంస్థలను సంరక్షించేందుకుఆయన్ను విజ్ఞానసమితి, కమ్యూనిస్టుపార్టీల నుండి బహిష్కరించిన విషయాలను వివరీకరిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం నేడు ఒక ప్రకటన చేసింది.

కమ్యూనిస్టుపార్టీ 1952 వ సంవత్సరంలో విశాలాంధ్ర పత్రికను ప్రారంభించి గత 16 సంవత్సరాలుగా నడుపుతోంది. పీడిత ప్రజల వాణిగా వారి కోర్కెలకొరకు నిరంతరం పోరాడుతూవచ్చింది. అలాంటి కష్టజీవుల గొంతును నులిమివేయడానికి పూనుకున్నాడు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు. ఏ పత్రికకైతే గత పదహారు సంవత్సరాలనుండి ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్‌గా వున్నారో ఆ పత్రికనే కోర్టు ఇన్‌జక్షన్ ద్వారా ఆపివేశాడు. కమ్యూనిస్టు నాయకులలో ఒకడుగా వుంటూ ఆ పార్టీ పత్రికనే ఆపివేసే ఘాతుక వర్తనను పూనుకుని కలుషితచరిత్ర సృష్టించాడు. ఒకప్పుడు బ్రిటిషు ప్రభుత్వం తర్వాత కాంగ్రెసు ప్రభుత్వం పార్టీపై నిర్బంధ, నిషేధాలుపెట్టి పార్టీ పత్రికలను గతంలో మూసివేశాయి

1948 వసంతంలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రెస్సును ధ్వంసంచేసి ప్రజాశక్తి పత్రికపైని షేధం పెట్టి మూసివేసింది. నేడు 1968 లో శ్రీ రాజగోపాలరావు కోర్టులకెక్కి ఇంజంక్షన్ తెచ్చి పత్రికను 4 రోజులపాటు ఆపివేశాడు. ముందు తాను విశాలాంధ్రకు ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్‌గా తగ్గుతానని కృష్ణాజిల్లా కలెక్టరుకు వ్రాశాడు. తిరిగి తానే పత్రికను నడుపబోతున్నానని, అందుచే వేరే ప్రెస్సులో అచ్చు వేస్తానని, తాను ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్‌గా ఉండవలసున్నానని తిరిగి జిల్లా కలెక్టరును మరొకవిటీషన్ పెట్టాడు. పార్టీకి, విశాలాంధ్ర విజ్ఞాన సమితికి విశాలాంధ్ర సర్కులేషన్ చేయాలని కతవిధాల ప్రయత్నించి విఫలమయ్యాడు.

విద్రోహానికి వెనుక చరిత్ర

విశాలాంధ్ర విజ్ఞానసమితి సంస్థల

(మిగతా 6-వ పేజీలో)

ఒకే వ్యక్తికి రెండుసార్లు గుండె మార్పిడి

పాల్ అల్టోకాలిఫోర్నియా. నవంబరు. 21

కాలిఫోర్నియాలోని స్టాండర్డ్ విశ్వవిద్యాలయ వైద్య కేంద్రంలో ఒకే వ్యక్తికి రెండుసార్లు గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేశారు.

మొదట మార్చిన గుండె శస్త్రచికిత్స జరిగిన కొద్ది గంటలకే పనిచేయక పోవడంతో తిరిగి మరొకసారి గుండె మార్పిడి శస్త్రచికిత్స చేశారు.

ఒకే వ్యక్తికి రెండుసార్లు గుండె మార్పిడి చెయ్యడం వైద్య చరిత్రలో యిదే ప్రథమం.

మద్రాసురాష్ట్రం పేరు మార్పుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 22

మద్రాసు రాష్ట్రం పేరును తమిళనాడుగా మార్చడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బిల్లును లోక్‌సభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

రు. 1.12 లక్షల దొంగనైలాన్ దారం స్వాధీనం

సూరత్, నవంబరు 22

గతరాత్రి యిక్కడ మోటారు ట్రాలీ ద్వారా రవాణా చేస్తున్న రు. 1.12 లక్షల విలువగల దొంగ నైలాన్ దారాన్ని పోలీసులు పట్టుకున్నారు.

పోలీసుల ఆజ్ఞ మేరకు ట్రాలీ ఆగక పోయేసరికి వెంటాడి పట్టుకున్నారు.

విద్యాశాఖ కార్యదర్శి వద్దకు రాయబారం

కాలేజీ ఉపాధ్యాయులకు కరువుభత్యం పెంచాలని విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 22

కాలేజీ ఉపాధ్యాయులకు కరువుభత్యం పెంచాలనే సమస్యపై, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తరపున ప్రతినిధిగా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామప్రహ్మం ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి వద్దకు వెళ్ళారు.

రాష్ట్ర ఉద్యోగులతోపాటుగా కరువు భత్యాన్ని అమలుబుర్చి, కాలేజీ ఉపాధ్యాయుల మొత్తం నిజ ఆదాయాలపై ప్రభుత్వ సానుభూతిని, యీ సంఘం విజ్ఞప్తి చేసింది.

ఉద్యోగులకు పెంచిన మొత్తం కరువు భత్యాన్ని యు.జి.సి. జీతాలపై ఎగచేస్తున్న కళాశాల లెక్చరర్లకుకూడా అమలుపర్చాలని. విద్యాశాఖ కార్యదర్శికి తను రాయబారంలో విజ్ఞప్తిచేసింది

1969 మే నెలలో ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ

మాస్కోలో సమావేశం కావాలని బుడాపెస్ట్ సన్నాహకసభ నిర్ణయం

బుడాపెస్టు, నవంబరు 21

1969 మే నెలలో ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ మాస్కోలో జరగాలని, ఇక్కడ ముగిసిన కమ్యూనిస్టు సన్నాహక సమావేశం తీర్మానించింది.

ఆ సందర్భంలో విడుదలైన ప్రకటనలో ఇలా ఉంది:

"సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత, ఈ మహాసభలో చర్చనీయాంశాలుగా ఉంటాయి. సన్నాహక సంఘ నిర్ణయ సమావేశం 1969 మార్చి 17 న మాస్కోలో జరుగుతుంది. మేలో జరిగే మహాసభ చర్చనీయాంశాల వివరాలను ఈ సన్నాహక సమావేశం రూపొందిస్తుంది

"బుడాపెస్టు చర్చలు స్నేహపూర్వకంగా జరిగాయి. నిర్మొహమాటంగా ఎవరి పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి." అని ఈ ప్రకటన తెలియజేసింది

బుడాపెస్టుసమావేశానికి 67 కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు హాజరై ఏవిషయం పారకులకు విదితమే మహాసభకు హాజరుకాని ఇతర దేశాల పార్టీలకు కూడా ఈ మహాసభకు ఆహ్వానాలు పంపుతారు

బ్రిటిష్, స్విస్, రీయూనియన్ దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు ఒక ప్రకటన చేస్తూ తమ పార్టీ కేంద్ర కమిటీలలో చర్చించిన మీదటనే మాస్కో మహాసభకు తాము హాజరయ్యేదీలేనిదీ నిర్ణయించుకుంటామన్నారు

ఎర్రము పాకిస్థాన్‌లోని భావల్ నగర్‌లో గత మే నెలలో జరిగిన రణగల నిర్మూలనోద్యమంలో 8 మందుగుల బరువుగల రణగలను వదిలినట్లు రాష్ట్ర స్థానిక పరిపాలనా మంత్రి తెలిపారు.

మెక్‌నమారాతో పారిశ్రామిక దార్ల చర్చలు

మద్రాసు, నవంబరు 22

నేడిక్కడకు విచ్చేసిన ప్రపంచబ్యాంకు అధ్యక్షులు మెక్‌నమారా పారిశ్రామికదార్లతో చర్చలు జరిపారు.

వ్యవసాయ అవసరాలను తీర్చడానికిగాను పరిశ్రమలకు అధిక సహాయం కావాలని వాణిజ్య వేత్తలు కోరారు.

విద్యుత్ బోర్డులకు రుణాలయిచ్చే సందర్భంలో 9 1/2 శాతం ప్రతిఫలం రావాలనే షరతుతో ప్రతిఫలం శాతాన్ని తగ్గించాలని పారిశ్రామిక వేత్తలు కోరారు.

జాతీయ ఉత్పత్తిలో 35 శాతాన్ని లఘు పరిశ్రమలు ఇస్తున్నాయనీ, అందుచే భారత దేశానికి యిచ్చే సహాయంలో చిన్నతరహా పరిశ్రమల అవసరాలకు ఎక్కువమొత్తాలను కేటాయించాలని మెక్‌నమారాను విజ్ఞప్తి చేశారు.

వర్షాభావ ప్రాంతాలలో నీటి వసతులు కల్పించడానికి రిగ్గుడ్రిల్లులనుగాను రుణాలు యివ్వవలసిందిగా కోరారు.

ట్రాక్టర్లు, తదితర యంత్రాల తయారీకి స్వల్పకాలిక, దీర్ఘకాలికరుణాలు యివ్వాలని తండాపూడు డెల్టా ప్రాంతంలో మురుగు నీటి నివారణ ఎత్తకానికి ప్రత్యేక సహాయం అందించాలని అభ్యర్థించారు.

రాజధానిలో చట్టబద్ధ రేషనింగ్‌కు డిమాండ్

నగర కమ్యూనిస్టునాయకులు ముఖ్యమంత్రికి సమర్పించిన మెమోరాండంలో

హైద్రాబాద్, నవంబరు 22

శాసనమండలి సభ్యులు శ్రీ షుక్రుల్లా మొహియుద్దీన్, నగర కమ్యూనిస్టుపక్ష సమితి కార్యదర్శి శ్రీ కె. యల్. మహేంద్ర, సిటీ ప్రెస్ మూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ అమ్‌రోక్ రాం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని కంట్రోలు దరలకు ఆహార పదార్థాలను సరఫరా చేయాలని కోరారు.

నగర కమ్యూనిస్టు నాయకులు నిన్న నిరాహారదీక్షలు విరమించిన సందర్భంగా ఆహారమంత్రికి సమర్పించిన మెమోరాండంలోని విషయాలను, శ్రీ రాజు యిచ్చిన సమాధానాలను ముఖ్యమంత్రికి ఈ ప్రతినిధివర్గం వివరించింది.

కంట్రోలు దరలకు ఆహార పదార్థాలు అందించే నిమిత్తం, పూర్తి రేషనింగ్ విధించాలనే విషయాన్ని ముఖ్యమంత్రి పూర్తి ప్రాయంగా అంగీకరించారు.

అయితే ప్రస్తుత పంట, రానున్న పంట పరిస్థితిని పరిశీలించాలి. సక్రమ మార్గాన్ని కనుగొనే నిమిత్తం రానున్న ఎక్కువ రోజులలో తాను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

ఇటీవలి మాసాలలో బియ్యం ధర చురీతంగా పెరిగింది. కిలో ముతకబియ్యం ధర రు. 1.35 పైసలు, కిలో మంచిబియ్యం ధర రు. 1.50 పైసలు చట్టబద్ధ రేషనింగ్‌ను తిరిగివేసినప్పటి నుంచీ రేషన్ దుకాణాలలో నామకః మాత్రమే బియ్యం లభ్యమవుతున్నాయి. అందుచే బహిరంగ మార్కెట్టులో అధిక ధరలకు బియ్యాన్ని కొనుగోలు చేయవలసివస్తున్నదని అని ముఖ్యమంత్రికి సమర్పించిన మెమోరాండంలో తెలిపారు.

ప్రస్తుత పరిస్థితిలో కనీస అవసరాలు తీరడానికిగాను తక్షణమే చట్టబద్ధ రేషనింగును ప్రవేశపెట్టాలని ఆ మెమోరాండంలో డిమాండ్ చేశారు

ముతకబియ్యం ధరను 87 పైసలుగా, మంచి బియ్యం ధరను రు. 1.05 లుగా నిర్ణయించాలని కోరారు.

ధాన్యతైలాల సరఫరాను సక్రమ ధరలకు సమర్థవంతమైన చర్యగా తీసుకోవడం అవసరమని తెలిపారు.

గుజరాత్‌లో హరిజన బాలుని హత్య

లోక్‌సభలో సభ్యుల ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 22

గుజరాత్‌లోని బరోడా జిల్లాలోని అమ్రేలీ గ్రామంలో హరిజన బాలుని కొట్టి చంపిన సంఘటనపై లోక్‌సభలో సభ్యులు నేడు ఆగ్రహావేశాలు ప్రకటించారు.

దీనికి బాధ్యులైన వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శ్రీ ఎ. పి. త్యాగి ప్రశ్నపై హోంమంత్రి చవాన్ ఒక ప్రకటనచేస్తూ హరిజనులపై తాడాగా జరిగిన ఈ సంఘటన సాంఘిక అసమానతలను వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం సేకరించవలసిన అవసరాన్ని తెలియచేస్తున్నదని అన్నారు.

శ్రీ హందారే ప్రశ్నకు హోంమంత్రి సమాధానంచెబుతూ కొంతమంది వ్యక్తుల ఉన్మత్త చర్యలే దీనికికారణమనీ, సాంఘిక విషయాలు కారణంగాదని అన్నారు.

శాసనసభవద్ద నిషేధాజ్ఞలు

హైదరాబాదు, నవంబరు 22

హైదరాబాదులో శాసన సభ అవరణకు ఒక మైలు దూరంలోపల ప్రదర్శనలు గాని సమావేశాలు గాని జరగ కూడదనిసరిపోలీసు కమిషనర్ నేడు నిషేధాజ్ఞలు విధించారు.

నవంబరు 28 వ తేదీ ఉదయం 6 గంటల నుండి అర్ధరాత్రి వరకు ఈ ఆజ్ఞలు అమలులో ఉంటాయి.

నాగార్జునసాగర్ భూములకు నీటిపన్ను

హైదరాబాదు, నవంబరు 22

నాగార్జున సాగర్ ప్రాజెక్టుక్రింద నీరు పొందిన భూములకు 1968-69 సంవత్సరానికి నీటి పన్ను విధించడానికిగాను విధానాన్ని నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వ సలహాదారు నేడు కోరింది.

గత 2 రెండు సంవత్సరాలలోనూ ప్రాజెక్టుక్రింద భూములు సర్వతో అభివృద్ధికిగాను నీటి పన్ను వసూలు చేయలేదు.

భీమా ఉద్యోగుల అసోసియేషన్ గుర్తింపు రద్దు: మేనేజిమెంటు దుష్టచర్య

బొంబాయి, నవంబరు 22

అఖిలభారత భీమా ఉద్యోగుల అసోసియేషన్ ను, దానికి అనుబంధమైన 36 డివిజనల్ యూనియన్లను గుర్తింపును రద్దుచేస్తూ జీవితభీమా కార్పొరేషన్ నేడిక్కడ ప్రకటించింది.

ప్రవర్తనా నిబంధనావళిని ఉల్లంఘించినందుకు అసోసియేషన్‌ను అనుబంధశాఖలను రద్దుచేశామని. ఈ రద్దును కేంద్ర ఇవాల్యుయేషన్ కమిటీ ఆమోదం లభించిందని అన్నారు.

డిసెంబరు 5 నుంచి నిరవధిక సమ్మె చేయాలని భీమా ఉద్యోగులు సన్నాహాలు చేస్తున్న విషయం పారకులకు విదితమే

ఫ్రాన్సుకు పశ్చిమ దేశాలచే 200 కోట్ల డాలర్ల రుణం

ఫ్రాంక్ విలువ తగ్గించే షరతుపై

బాన్, నవంబరు 22

ఫ్రాంక్ సంక్షోభంనుండి ఫ్రాన్స్‌ను బయటపడేయడానికి ఆ దేశానికి 985 మిలియన్ డాలర్ల రుణాన్ని యిచ్చేందుకు అంతర్జాతీయ బ్యాంక్ నిశ్చయించినట్లు పశ్చిమజర్మనీ వర్గాలు నేడు తెలియచేశాయి.

ఫ్రాంక్ విలువ తగ్గించాలన్న షరతుతో పారిశ్రామిక దేశాలైన పది పశ్చిమ దేశాలు ఫ్రాన్స్‌కు 2000 మిలియన్ డాలర్లు యివ్వనున్నట్లు ఈ వర్గాలు తెలియచేశాయి.

ఈ రుణానికి సంబంధించిగానీ, లేక పై షరతులమీద యిస్తున్నట్లుగానీ ఫ్రెంచిఅధికారులు తెలియచేయలేదు.

ఫ్రాంక్‌విలువ తగ్గించాలన్నది ఈ రుణ బాటలుపెట్టిన షరతులలో ఒకటని వస్తున్న వార్తలు,వినిపిస్తున్న వదంతులపై అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫ్రాన్సుకు అంతర్జాతీయ బ్యాంకు రుణం యిస్తూన్న సూచన పదిపశ్చిమదేశాల సమావేశం తరువాత వచ్చింది. ఈ సమావేశం అంతర్జాతీయ ఆర్థిక స్థిరత్వాన్ని నిలబెట్టడానికి అత్యవసరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించిన విషయం పాఠకు లెరిగినదే.

పశ్చిమదేశాలు 10 ఈ క్రింది విధంగా ఫ్రాన్స్‌కు 2000 మిలియన్ డాలర్లు యిస్తున్నాయి.

పదిదేశాలలో సభ్యురాలుకాని స్విట్జర్‌లాండ్‌గూడా ఫ్రాన్స్‌కు రుణం యిస్తున్నది

పశ్చిమ జర్మనీ 600 మిలియన్ డాలర్లు, అమెరికా 500 మిలియన్ డాలర్లు, ఇటలీ 200 మిలియన్ డాలర్లు, బ్రిటన్ 100 మిలియన్ డాలర్లు. మిగతా మొత్తం స్విట్జర్‌లాండ్,జపాన్, కెనడా,స్వీడన్, బెల్జియంలు కలిసి యిస్తాయి.

ఐది దేశాల సమావేశం 10 నిముషాలపాటు వాయిదా పడింది.

ఈ 10 నిముషాలలో ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి ఫ్రాంకోయిస్ కాజీయిరర్ బర్‌లీ, అధ్యక్షుడు డీగాల్‌తో టెలిఫోన్‌లో సంభాషించినట్లు తెలుస్తున్నది.

పశ్చిమజర్మనీ అధికార ద్రవ్య నిధులు గత వారం 1068 మిలియన్ మార్కులనుండి 38 575 మిలియన్ మార్కులకు పెరిగినట్లు పశ్చిమజర్మనీ సెంట్రల్‌బ్యాంకు నేడు తెలియచేసింది.

పశ్చిమ జర్మనీ బంగారు నిలువలు ఇదే వారంలో 326 మిలియన్ మార్కులనుండి 17871 మిలియన్‌లకు పెరిగాయని తెలిపింది

10 నుండి 20 శాతం వరకు ఫ్రాంక్ విలువ తగ్గింపు?

బాన్, నవంబరు 22

ఫ్రాంక్ విలువ 10 శాతం నుండి 20 శాతం వరకు తగ్గింపు బడవచ్చునని యిక్కడి విశ్వసనీయ వర్గాలు తెలియ చేస్తున్నాయి.

ఐదిదేశాల ఆర్థిక మంత్రుల సమావేశం యీ రోజు ఉదయం 7 గంటలకు ముగిసిన తరువాత యీ వదంతులు వ్యాపించాయి.

పారిస్‌లో ఈరోజు ఉదయం జరిగేమంత్రి మండలి సమావేశం తర్వాత ఫ్రాంక్ విలువ ఎంత తగ్గించాలన్న విషయం ప్రకటిస్తారు.

ఎదిదేశాలఆర్థికమంత్రులసమావేశం తిరిగి భారత కాలమానం ప్రకారం 3-30 గం॥ సమావేశం అవుతుంది.

సోమాలి అధ్యక్షుని భారత్ పర్యటన

అహమ్మదాబాద్‌లో ఘన స్వాగతం

అహమ్మదాబాద్, నవంబరు 22

సోమాలి రిపబ్లిక్ అధ్యక్షుడు అబ్దిరషీద్ అలీ షెర్‌మార్‌కో భారత ప్రత్యేక విమానం 'పుష్పక్' లో నేటి ఉదయం ఇక్కడకు రాగానే ఆయనకు ఘనస్వాగతం లభించింది.

ఆయన భారతదేశంలో 7 రోజుల పర్యటనను నేడు ప్రారంభించారు. అహమ్మదాబాద్ విమానాశ్రయంలో, రాష్ట్రగవర్నరు, ముఖ్యమంత్రి, నగరమేయరు, గుజరాత్ హైకోర్టు ఎఫాన న్యాయమూర్తి మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రముఖ పౌరులు అధ్యక్షునికి స్వాగతం చెప్పారు.

సైనిక వాయిద్య బృందాలు సోమాలి, భారత జాతీయ గీతాలను ఆలాపించాయి రాష్ట్రపతి రెజిమెంటు సోమాలి అధ్యక్షునికి గౌరవ సైనికవందనాన్ని సమర్పించాయి.

ఆయన విమానాశ్రయం నుండి నేరుగా రాజభవన్‌కు వెళ్లారు. అక్కడి ప్రభుత్వ అతిథిగా వుంటారు.

సోమాలి అధ్యక్షునితోబాటు, విదేశాంగ మంత్రి, రక్షణ మంత్రి, సమాచార మంత్రి, విద్యామంత్రి తదితరులతో కూడిన 16 మంది సభ్యుల ప్రతినిధివర్గం వున్నది.

ఆయన నగరంలో ఈ ఒక్కరోజుమాత్రమే వుంటారు. ఈరోజు హరిజన ఆశ్రమాన్ని గాంధీ మెమోరియల్ థియేటరు వారి సాంస్కృతిక కార్యక్రమాన్ని సందర్శిస్తారు.

రేపు ఉదయం ఢిల్లీ వెళతారు.

అధ్యక్షుడు షెర్‌మార్‌కో అహమ్మదాబాద్ వస్తూ బొంబాయి కొంతాక్రజ్ విమానాశ్రయంలో కొలదిసేపు ఆగారు.

అక్కడ ఆయనకు భారత విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ కార్యదర్శి, మహారాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి, పుర ప్రముఖులు స్వాగతం చెప్పారు.

జడ్జీల అక్రమ ప్రవర్తన దర్యాప్తుబిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లి, నవంబరు 21

ఒక జడ్జీ అక్రమ ప్రవర్తన, లేదా అసమర్థత గురించి, సుప్రీంకోర్టు జడ్జి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఒక న్యాయశాస్త్రవేత్త వున్న ఒక కమిటీ న్యాయ విచారణ జరిపేందుకు అవకాశాలు కల్పించే ఒక జడ్జీలదర్యాప్తు బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లును లోగడ లోక్‌సభ ఆమోదించింది. కానీ, సుప్రీం కోర్టుగానీ హైకోర్టు జడ్జీ అక్రమ ప్రవర్తన అసమర్థతలపై ఆ దర్యాప్తుకు తగిన రీతి పద్ధతులు వుండాలని నిర్దేశించింది.

చర్చకు హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ సమాధానమిస్తూ, యీ బిల్లు వల్ల ఒక జడ్జీపై ఏ ఒక్కరూ లేలికగా ఆరోపణలు చేసే అవకాశం వుండిదన్నారు.

ఒక జడ్జీ తొలగించాలంటే లోక్‌సభలో 100, రాజ్యసభలో 50 మంది సభ్యులు ఒక నోటీసు యివ్వాలన్న యీ బిల్లులోని నిబంధనలను శ్రీ చవాన్ సమర్థించారు.

మాల్టా ప్రధాని పూనా ఆగమనం

పూనా, నవంబరు 22

మాల్టా ప్రధానమంత్రి డాక్టర్ జి. బి. అగియస్ ఆగ్రానుండి పూనాకు వచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

ఆయన అక్కడి ఒకరోజు మాత్రమే వుంటారు.

మార్క్సిస్టు పార్టీని వదలిన ఉగ్రవాదులు 10 వేల మంది

శ్రీ సుందరయ్య అంగీకారం

పాల్‌ఘాట్, నవంబరు 21

10 వేలమంది ఉగ్రవాదులు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీని వదలివెళ్ళారని యిక్కడ జరిగిన మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర మహాసభలో ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య అంగీకరిస్తూ, పార్టీ ప్రతినిధులతో చెప్పారు.

ఆ 10 వేలమందిలో 7 వేలమంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని ఆయన అన్నారు.

మార్క్సిజం, లెనినిజంపై సోవియట్ జోక్యానికి, మాహోయిజానే నిజమయిన మార్క్సిజమనే చైనా అభిప్రాయాన్ని మార్క్సిస్టుపార్టీ వ్యతిరేకించినదనీ శ్రీ సుందరయ్య అన్నారు.

తనయుని హత్యచేసిన తండ్రి

వరంగల్, నవంబరు 21

మూడు సంవత్సరాల వయస్సుగల తన కొడుకుని హత్యచేశాడనే నేరంపై చెప్పులు కుట్టుకునే వ్యక్తిని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

నేటి మధ్యాహ్నం ఆ వ్యక్తి తన కొడుకుని బావిలో పడవేసినట్లు ఆరోపించబడింది.

భారత్ సేవక్ సమాజ్ వ్యవహారాలపై విచారణ

కమిషన్ నియామకానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు

లోక్‌సభలో కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 21

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో కొనసాగించబడుతున్న కార్యక్రమాలతో యింతవరకు సంబంధాలు కలిగివున్న భారత్ సేవక్ సమాజ్ వ్యవహారాలపైన, అక్కౌంట్లపైన విచారణ జరిపేందుకు ఎంక్వైరీ చట్టం క్రింద ఒక కమిషన్‌ను నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు లోక్‌సభలో సమాజ అభివృద్ధిశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి చెప్పారు.

కమిషన్ యీ క్రింది విషయాలపై పరిశీలనం జరుపుతుంది :

గ్రాంట్లు, రుణాలు, యితర అడ్వాన్సుల రూపంలో కేంద్ర ప్రభుత్వం భారత్ సేవక్ సమాజ్‌కి యిచ్చినసహాయాన్ని, ఆ సహాయం యివ్వబడిన పనులకు ఏ మేరకు వినియోగించింది. వాటిని సకాలంలో తిరిగి రాబట్టేందుకు అవసరమైనవర్యలుఏమిటి? ప్రభుత్వ గ్రాంటు యిచ్చేముందు వరకూగా మొత్తం అకౌంట్లను సమర్పించాలని కోరవచ్చునా, కోరకూడదా? అనే అంశాన్ని కూడా పరిశీలనాంశాలలో 3 వ అంశం క్రింద కమిషన్ విచారణ జరుపుతుంది.

కమిషన్ తన నివేదికను ఆరు నెలల్లో సమర్పించాలని భావించబడుతోంది.

అ. భా. జనసంఘ్ మహాసభ వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 21

బొంబాయిలో డిసెంబరు 27వ తేదీనుండి జరుగవలసిన అఖిలభారత జనసంఘ్ మహాసభ వాయిదా వేయబడినది

వంజాట్. బీహార్, ఉత్తరప్రదేశ్,పశ్చిమ బెంగాల్‌లో స్వాతంత్ర ఎన్నికల అనంతరం వరకు యీ సభవాయిదా వేయబడిందని పార్టీ కేంద్ర కార్యాలయం నేడొక ప్రకటన చేసింది.

పంజాబ్‌లో భారీ ఎరువుల ఫ్యాక్టరీ

నాఫ్తా ప్రాతిపదికగా పనిచేసే తొలి కర్మాగారం

చండీఘర్, నవంబరు 21

పంజాబ్‌లోని పాటియాలా జిల్లా సిరినోవద్ద సుమారు 700 ఎకరాల స్థలంలో నెలకొల్పనున్న ఎరువుల ఫ్యాక్టరీ 1971వ సంవత్సరం ఆఖరుకుగాని, 1972 వ సంవత్సరం ప్రారంభంలో కాని ఉత్పత్తి ప్రారంభిస్తుందని గవర్నర్ సలహాదారు శ్రీ ఆర్. సి. వి. పి. నోరోన్హా తెలియజేశారు.

ఈ ఎరువుల ఫ్యాక్టరీలో నాఫ్తా ప్రాతిపదికపై ఎరువులు ఉత్పత్తి చేయబడతాయి.

ఈఫ్యాక్టరీలో సంవత్సరానికి సుమారు రు. 36 కోట్ల విలువ కలిగిన 10 లక్షల టన్నుల మిశ్రమ ఎరువులు ఉత్పత్తి చేయబడతాయి. ఒక సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు అవసరమైన ముడిసరుల్లో కాల్షియం కార్బనేట్‌ను కూడా యీ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తుంది.

పరదలమూలంగా రైల్వేకు రు. 17 కోట్ల 12 లక్షల నష్టం

న్యూఢిల్లీ, నవంబరు 20

రాజస్థాన్, గుజరాత్, ఉత్తర బెంగాల్, ఒరిస్సాలలో ఇటీవల సంభవించిన వరదల మూలంగా రైల్వే శాఖకు 7 కోట్ల 12 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. ఈ విషయం ఉత్తర రైల్వే పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో చెప్పబడింది.

పాడైన రైలుమార్గాల బాగుచేత అస్తి నష్టాల మూలంగా 4 కోట్ల 2 లక్షలు, వచ్చే రాబడి పోవడం మూలంగా 3 కోట్ల 10 లక్షల నష్టంవచ్చింది.

కమిటీకిఇచ్చినసమాచారంలో 1967-68లో భారతరైల్వేలలో టిక్కెట్ లేని ప్రయాణీకులు 5.2 శాతం మంది ఉన్నారనీ, ఇది 1959-60 లో 4-3శాతంలో పోల్చినట్లయితే ఎంతో తక్కువగా లెక్కించబడిన ఇలా ప్రయాణీకులవల్ల 12 కోట్ల రూపాయలనష్టం వస్తున్నదని ఆ సమాచారం తెలిపింది.

పోలీసు స్టేషన్‌పై ఉగ్రవాదుల దాడి

కాలికట్, నవంబరు 22

మలబార్ ప్రాంతంలో కన్నూర్ జిల్లాలోని తెలిచెర్రీ పట్టణ పోలీసు స్టేషన్‌ను ఆక్రమించుకొనేందుకు 300 మంది నక్సలైటరీవాదులు నేటి తెల్లవారుఝామున విఫలయత్నం చేసినట్లు ఇక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

చేతిదాంబులు, కర్రలు, తదితర మారణాయుధాలతో నక్సల్‌బరీ వాదులు వచ్చారనీ, ప్రవేశద్వారంవద్ద ఒక ప్రేలుడు పదార్థాన్ని విసిరి లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించారని తొలి వార్తలు తెలుపుతున్నాయి. ఆ ప్రేలుడు శబ్దంతో నిద్రలో వున్న పోలీసులు లేచి బయటకు వచ్చారు.

అప్పటికే పోలీసుస్టేషన్‌ను చుట్టివుండిన ఆ ఉగ్రవాదులపై పోలీసులు కాల్పులు జరుపబోయేలోపే వారు చాలా ఆయుధాలను అక్కడ వదిలి పారిపోయారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు.

సోవియట్‌చే మరో ఉపగ్రహం ప్రయోగం

మాస్కో, నవంబరు 21

సోవియట్ యూనియన్ నేడు మరో అంతరిక్ష పరిశోధనశాలేని ఉపగ్రహాన్ని ప్రయోగించింది ఈ కాస్మోస్ 254 అంతరిక్ష పరిశోధనల జరుపుతుందని మాత్రం ప్రకటించారు.

మాలి తిరుగుబాటుపై పోలిష్ పత్రిక వ్యాఖ్య

వార్సా, నవంబర్ 21

తమ తమ దేశాలకు స్వాతంత్ర్యం తెచ్చిన ఆఫ్రికా రాజకీయపార్టీలు త్వరితగతిని విచ్ఛిన్నమై పోతుండటమే ఆఫ్రికాలో తరచుగా సైనిక తిరుగుబాటుకు కారణంఅని పోలెండ్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ట్రిబ్యూన్‌లూడా యులా వ్రాసింది.

"మాలి అధ్యక్షుడు కీటా సాంఘిక సంస్కరణల విధానాన్ని దేశంలోని అభివృద్ధి నిరోధకులు వ్యతిరేకించారు.వలసవాద దేశాల నుండితమ దేశాలను విముక్తి చేసుకొన్న రాజకీయ పార్టీలు చీలిపోతున్నాయి. అదే సైనిక తిరుగుబాటుకు, అభివృద్ధి నిరోధకుల పెరుగుదలకు కారణం.

కీటా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఆఫ్రికాను ఐక్యపరచాలని, పెట్టుబడిదారీయేతర ఆర్థిక అభివృద్ధి సోషలిస్టు ప్రపంచంతో సహకారం వుండాలని ప్రచారం చేశారని గూడా తెలియచేయబడింది.

మాలిలో రాజకీయ పార్టీలపై నిషేధం

సైనిక ప్రభుత్వ ఉత్తర్వు

అబిడ్‌జాన్, నవంబరు 22

మూడు రోజులక్రితం ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకున్న సైనిక ముఠా మాలిలోని రాజకీయ సంస్థలన్నింటినీ నిన్న నిషేధించింది.

పదవీచ్యుతుడైన అధ్యక్షుడు మోడిబోకీటా కాలంలో నెలకొల్పబడిన పావులర్ మిలీషియా పార్టీతోసహా రాజకీయ పార్టీలన్నింటినీ రద్దుచేసింది

సైనిక ప్రభుత్వ వ్యతిరేకులు కొందరు తమ ప్రభావాన్ని కార్యాకలాపాలను కొనసాగించేందుకు మిలీషియాను ఒక ముసుగుగా ఉపయోగించు కుంటున్నారని. మాలి రేడియో ప్రకటన తెలిపింది.

అటువంటి కార్యకలాపాలలో ఎవరూ పాల్గొన్నా వారు శిక్షింపబడతారని సైనిక ప్రభుత్వ రేడియో ప్రకటన తెలిపింది.

సైనిక కమిటీ ప్రధాన ఉపాధ్యక్షుడు కెప్టెన్ యోరో డైకిడె తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుచేయనున్నారని ఇంతక్రితంప్రసారం చేసిన మాలి రేడియో ప్రకటన తెలిపింది.

ప్రదేశ్ ఇస్కస్ మహాసభకు విరాళాల సేకరణ

విజయవాడ, నవంబరు 22

ఆంధ్రప్రదేశ్ ఇస్కస్ (భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం) మహాసభ 1968 నవంబరు 30. డిసెంబరు 1 వ తేదీలలో రాజమండ్రిలో జరుగుతుంది.

ఆర్మేనియన్ చలనచిత్ర ప్రదర్శనకూడా ఏర్పాటు చేయబడుతుంది.

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం ఆంధ్రశాఖ 6 వ వార్షిక మహాసభల సందర్భంలో శ్రీయుతులు ముళ్లపూడి సూర్యనారాయణ, అప్పాజీ సత్యారావు చెల్లారావు, వరదా బ్రహ్మానందం, రవణం శ్రీరాములు ప్రభృతులు మహాసభల ఏర్పాట్లకి విరాళాల సమీకరణ లీవ్రంగా కృషి చేస్తున్నారు విరాళాలు అడిగినచోటల్లా లేకనమంతా ఉత్సాహంగా ఇస్తున్నారు. కిరాణా వర్తకులు ఉదారంగా విరాళాలు ఇస్తున్నారు. కిరాణా వర్తకుల విరాళాల వసూలులో ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ గ్రంధి వెంకట సూర్యనారాయణ, లోలుగు జోగులుగారలు ప్రత్యేక కృషి చేస్తున్నారు.

నిన్న సాయంత్రం జరిగిన అహ్వానసంఘ సభలో శ్రీ నార్ని కేదారేశ్వరుడు రు 110/-లు శ్రీ వి. గిరి బాబు లక్ష్మీటాకీస్ రు. 58/- లు, శ్రీ బత్తుల మల్లికార్జునరావు రు. 58/-లు విరాళాలుగా ఇచ్చారు. ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

(వి. వి.)

కలకత్తాకు ప్రపంచ బ్యాంక్ సాయం

మెక్‌నమారా వెల్లడి

కలకత్తా, నవంబరు 22

కలకత్తా నగర అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు కొంత సహాయం చేయగలదని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు రాబర్టు మెక్‌నమారా నేడిక్కడ చెప్పారు.

నగరంలో రెండురోజులు గడపిన తరువాత నేటి ఉదయం మద్రాసు బయలుదేరుతూ దండం విమానాశ్రయంలో ఆయన ఈ విషయం పత్రికలవారితో చెప్పారు.

హుగ్లీ నదిపై రెండవ బ్రిడ్జి నిర్మించతలపెట్టిన ప్రాంతాన్ని మెక్‌నమారా నిన్న సందర్శించారు.

పట్టణ, దేశ ప్లానింగ్ కమిషనర్ క్రినియోగి, కలకత్తా మెట్రోపాలిటన్ ప్లానింగ్ సంస్థదైరెక్టరు ఎం.జి.బుట్టి ప్రపంచ బ్యాంక్ అధ్యక్షునికి నగరంలోని పలుప్రాంతాలను చూపారు

రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధిలో ప్రతిఏడాది పెరుగుదల కన్పిస్తున్నందున ఆదనం గా వ్యవసాయ అదాయపన్నును విధించవలసిందిగా మెక్‌నమారా ఎత్తిన బెంగాల్ ప్రభుత్వ ఉన్నతాధికారులకు నిన్న సూచించారు.

మెక్‌నమారాతో, ప్రభుత్వ కార్యదర్శి ఆర్థిక కమిషనర్‌లు నిన్న జరిపిన చర్చల సందర్భంగా ఆయన ఈ సూచన చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి, వ్యయానికి మధ్య పెద్దతేడా వున్నందున కేంద్రం నుండి లేదా అదనపు పన్నుల ద్వారా అధిక ఆదాయాన్ని పొందనిదే అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రం చేపట్టలేదని తాను మెక్‌నమారాకు తెలిపానని ప్రభుత్వ కార్యదర్శి శ్రీ యం. యం. బాసు సత్రికల వారితో చెప్పారు అయితే అదనపు పన్నుల విధింపు అవకాశంగా ఉందని తెలిపానని అన్నారు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు వ్యవసాయ అదాయపుపన్నును హెచ్చింపు సూచించారని ఆయన చెప్పారు.

భారతదేశంలో కటుంబ నియంత్రణకు జరుగుతున్న ప్రయత్నాలను మెక్‌నమారా కొనియాడారు.

కలకత్తా రాజభవన్‌లో టీరోగ్యశాఖాధికారులు ఆయన్ను నిన్న కలుసుకున్నప్పుడు ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

ప్రభువుల సభ అధికారాల తగ్గింపు

లండన్, నవంబరు 21

చట్టాలు తయారుచేసే విషయంలో 600 సంవత్సరాలుగా ప్రభువుల సభకున్న హక్కులను రద్దు చేయాలన్న సవరణాన్ని బ్రిటన్ ప్రభువుల సభ నేడు ఆమోదించింది. 251-56 ఓట్లతో యీ పథకం ఆమోదించబడింది.

అయితే ప్రతినిధుల సభ ఆమోదించిన శాసనాలను తిరస్కరించే హక్కు దీనికి వుంటుంది.

ప్రభువుల సభకు ఎన్నికయ్యేందుకు సంబంధించినవున్న విషయాలలో హక్కులను రద్దుచేయాలని ప్రభుత్వం ప్రయత్నించుతున్న విషయం 12 మాసాలలో చట్టంచేయగలమని ప్రధాని వాగ్దానం చేసిన విషయం పాఠకు లెరిగినదే.

నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం

నవంబరు 23 న

హైదరాబాద్, నవంబరు 22

జాతీయ స్థాయిలో నున్న ట్రేడ్ యూనియన్ సమన్వయ కమిటీ ఆదేశానుసారం నవంబరు 28, 29, 30 తేదీలలో 3 రోజులపాటు నిరాహారదీక్ష జరిపే నిమిత్తం నవంబరు 23 వ తేదీన యిక్కడ సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది. ఆ సమావేశానికి అనుబంధ యూనియన్ల ఆఫీసుబేరర్లు కూడ హాజరు కావలసిందిగా సిటీట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కోరుతున్నారు.

పాకిస్తాన్‌కు టర్కీ టాంకులు: భారత ప్రభుత్వ ఆందోళన

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 22

పాకిస్తాన్ - చైనాల నుండి మన దేశం ద్వంద్వ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నదన్న భారతదేశ వాదనను పాకిస్తాన్‌కు టాంకులను సరఫరా చేసే దేశాలు అవగాహన చేసుకొనుటలో విఫలమైనాయని భారత రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

పాకిస్తాన్‌కు టర్కీ 100 పాటన్ టాంకులను విక్రయించడంపై శ్రీ కె. ఎల్. గుప్తా మరో ఇరువురు జనసంఘ్ సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి జవాబుగా రక్షణమంత్రి ఈ ప్రకటన చేశారు

ఈ ఉపఖండంలో శాంతిని పరిరక్షించవలసిన అమెరికా, రష్యాలు పాకిస్తాన్‌కు ఆయుధ సామగ్రిని సరఫరా చేయరాదన్న కాంక్షను కలిగివుండాలని ఆ దేశాలకు భారత్ ఎదే ఎదే విజ్ఞప్తి చేసిందన్నారు.

ఆ దేశాలు లేవనెత్తిన అంశాలను భారత్ అంగీకరించలేదన్నారు.

మంత్రిచేసిన ప్రకటన, అనేక అనుబంధ ప్రశ్నలకు యిచ్చిన జవాబులు నిన్న రాజ్యసభలో ఇచ్చిన జవాబులను పోలివున్నవి.

పాకిస్తాన్, చైనాల నుండి ఎదురయ్యే ప్రమాదాన్ని దృష్టిలో వుంచుకొనే భారత సైనిక సన్నాహాలు జరుగుతాయని స్వరణ్‌సింగ్ శ్రీ బలరాజ్ మధోక్‌కు చెప్పారు.

అయుధాల కొనుగోలుకు కేవలం రష్యా, అమెరికాలపై ఆధారపడక ఇతర దేశాలకు ఎందుకు వెళ్ళకూడదన్న ప్రశ్నకు జవాబిస్తూ ఏ దేశంనుండి అయుధాలను పొందడానికి మనకు అభ్యంతరం లేదని చెప్పాడు. మనం కొనుకొనే వాటన్నింటికీ ధనం చెల్లిస్తున్నందున ఇదే మన విధానంగా కొనసాగుతుందన్నారు.

ఇంజనీర్లకు ఉద్యోగకల్పన అసాధ్యం

ముఖ్యమంత్రి స్పష్టీకరణ

తిరుపతి, నవంబరు 21

ఇంజనీర్లకు డాక్టర్లకు ఉద్యోగాలు చూపించటం సాధ్యంకాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిశ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ స్పష్టంచేశారు.

తిరుపతి దేవస్థానంవారు తిరుపతిలో సుమారు రు. 58½ లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నాలుగవ సత్రానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నేటి ఉదయం శంకుస్థాపన చేశారు.

ఆ సత్రంలో మూడువందల గదులు నిర్మించబడతాయి. తిరుపతి కొండలపైన 550 గదులతోకూడిన మూడు సత్రాలను లోగడే నిర్మించినట్లు తిరుమల దేవస్థానం ధర్మకర్తృత్వ బోర్డు చైర్మన్ తెలిపారు.

ఆ గదులు పేద యాత్రికుల వినియోగార్థం నిర్మించబడినట్లు, ఉన్నత, మధ్యతరగతుల వారికి 365 కాటేజీలను నిర్మించినట్లు ఆయన చెప్పారు.

తిరుపతి విశ్వవిద్యాలయ స్టేడియంకు బ్రహ్మానందరెడ్డి భార్య శ్రీమతి రాధమమ్మ ప్రారంభోత్సవం చేశారు.

తిరుపతి విశ్వ విద్యాలయ ఆవరణలో నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల భవనానికి మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీధరంతో శంకుస్థాపన చేశారు. ఈ భవనానికి రు. 47.70 లక్షలు ఖర్చయింది.

ఈ భవనానికి 1959 లో జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు.

ఇంజనీర్ల సంఖ్యపెరిగిపోతోందనీ- దేశీయ పరిస్థితులోపంవల్ల తృతీయ ప్రణాళికలో వారికి ఉద్యోగాలు సమకూర్చ లేకపోయామనీ, సుమారు రు. 20 వేల కోట్లు చతుర్థ ప్రణాళికకు వ్యయం అవుతుందనీ, కాని యీ కాలంలో మనం అనేక కష్టాలను ఎదుర్కొన్నామనీ, రు. 670 కోట్లతో రాష్ట్ర ప్రణాళిక తయారు చేశామనీ ముఖ్యమంత్రి చెప్పారు

అసంపూర్తిగా మిగిలిపోవ్న ఎనలు పూర్తి చెయ్యడానికి రు. 38 కోట్లు అవసరమనీ, అందువల్ల ఇంజనీర్లకు ఉద్యోగాలు చూపించలేమనీ అన్నారు.

ప్రణాళికలకు డబ్బు ఎలా సంపాదించాలని ప్రశ్నించారు: శ్రమదానాన్ని ఇంకెంత మాత్రం అడిగలేమని అన్నారు మనం ఇదివరకే కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించాం. కాబట్టి, ఆ ప్రాజెక్టుల వల్ల లాభం పొందేవారు సహాయం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు.

మెక్‌నమారా వ్యతిరేక ప్రదర్శనలపై పోలీసు దౌర్జన్యాలపై పూర్తి చర్చకు డిమాండ్

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా చే

న్యూఢిల్లీ, నవంబరు 22

ప్రపంచబ్యాంకు అధ్యక్షులు మెక్‌నమారా కలకత్తాకు వచ్చిన సందర్భంగా జరిగిన ఘటనలపై పూర్తి చర్చ జరగాలని నేటి రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా డిమాండ్ చేశారు.

వచ్చేవారం సభా కార్యక్రమాన్ని సభా నాయకులు శ్రీ హఫీ ప్రకటించిన అనంతరం అయన పై డిమాండు చేశారు.

పశ్చిమబెంగాల్ శాసనసభ లేనందువలన రాజ్యసభలో ఆ ఘటనలపై పూర్తివర్చజరగాలని శ్రీ భూపేష్ అన్నారు.

హోంశాఖ సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు సభలో చేసిన ప్రకటన సంతృప్తికరంగా లేదని అయన తెలిపారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని వినియోగిస్తున్న పద్ధతిపై చర్చ జరగాలని శ్రీ చిత్తబాసు (ఫార్వర్డ్‌బ్లాకు డిమాండు చేశారు.

న్యాయ విచారణకు శ్రీ శుక్లా నిరాకరణ

మెక్‌నమారా వ్యతిరేక ప్రదర్శనల సందర్భంగా పోలీసులు సాగించిన దమనకాండపై న్యాయవిచారణ జరగాలని ప్రతిపక్ష సభ్యులు చేసిన డిమాండును హోంశాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నిరాకరించారు.

పోలీసుల దౌర్జన్యాలపై తీసుకవచ్చినసావధాన తీర్మానం సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానిస్తూ శ్రీ శుక్లా సమాధానమిస్తూ, అ రోజున జరిగిన ఘటనలకు సంబంధించిన వాస్తవాలు స్పష్టంగా లేనందున విచారణ అవసరం లేదనిఅన్నారు.

విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుని అనుమతి లేకుండా, కలకత్తా విశ్వవిద్యాలయం ఆవరణలోకి పోలీసులు ప్రవేశించి జరిపిన దౌర్జన్యకాండను కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు, సంయుక్త సోషలిస్టు, ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

యూనియన్‌గుర్తింపు రద్దుకు నిరసన

హైదరాబాద్ యల్. ఐ. సి. ఉద్యోగుల మెమోరాండం

హైదరాబాదు, నవంబరు 21

అఖిలభారత ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ ఎసోసియేషన్ గుర్తింపును రద్దుచేయనున్నట్లు చేయబడిన ప్రతిపాదనను నిరసనగా తమ విచారం వ్యక్తంచేస్తూ భారత జీవిత బీమా కార్పొరేషన్ హైదరాబాదు డివిజనల్ కార్యాలయంలోను, పట్టణ ప్రాంతాలలోను పనిచేసే ఉద్యోగులందరూ నిన్న రాయబారంవెళ్ళి డివిజనల్ మేనేజరుకు, తదితర ఇన్‌ఛార్జి ఆఫీసర్లకు మెమోరాండాలు సమర్పించారు. జీవిత బీమా కార్పొరేషన్‌లో పనిచేసే 87 శాతంమంది ఉద్యోగులు యూనియన్‌లో సభ్యులుగా వున్నారనీ, అందుచేత యూనియన్ గుర్తింపును కొన

బుచ్చిరెడ్డిపాలెం బంచరాయి

రాజకీయ బాధితులకు కట్టబెట్టే యత్నంపై నిరసన

ఖమ్మం, నవంబరు 22

ఖమ్మం జిల్లా మధిర తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యుల సమావేశం యీ నెల 15 వ తేదీనాడు గొల్లపుడి గ్రామంలో శ్రీ రావిళ్ల జానకిరామయ్య అధ్యక్షతను జరిగింది. తాలూకాలోని పార్టీ నిర్మాణ పరిస్థితులపైన, ప్రజాసంఘాల సభ్యత్వం, నిర్మాణంపైన వివిధ ప్రాంతాలనుంచి రాబడిన సభ్యులు మాట్లాడారు.

డిసెంబరు 15 వ తేదీకల్లా తాలూకాలో మొత్తం 400 వందల మందిని కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం చేర్పించాలని. అలాగే రైతు వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వాలు చేర్పించాలని కార్యకర్తలు బాధ్యతలు తీసుకున్నారు.

మధిర ప్రక్కనేవున్న బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలోవున్న బంచరాయిని కాజేయాలని కొందరు రాజకీయ బాధితులు చాలా కాలంగా కుతంత్రాలు సాగిస్తున్నారు. ప్రజలు గాని స్తున్న ప్రతిఘటనవల్ల అది ఎప్పటికప్పుడూ వాయిదాపడుతూ వస్తున్నది. ఇటీవల యీ బంచరాయిని ఇద్దరు రాజకీయ బాధితులకు ఖుచ్చినట్లుగా పుకార్లు వ్యాపించాయి.

ఆ గ్రామంలోవున్న కొద్దిపాటి బంచరాయి భూమిని ఆ గ్రామ ప్రజలకే వుంచాలని రాజకీయ బాధితులకు యివ్వరాదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సి. హెచ్. రాజేశ్వరరావు సిరిసిల్ల తాలూకా పర్యటన

సిరిసిల్ల, నవంబరు 21

శాసన సభ్యులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నవంబరు 10 నుండి సిరిసిల్ల తాలూకాలో వివిధ గ్రామాలలో పర్యటించి కరువు పరిస్థితులను పరిశీలించారు. వీరితో బాటు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రాములు కూడా వున్నారు.

వన్‌పెల్లి, గర్జనపెల్లి, వట్టిమల్ల, నిమ్మపెల్లి, కోనరావుపేట, కొండాపురం, వెంకట్రావుపేట, నాగారం, కనగర్తి, నిజామాబాద్, మల్కపేట, ధర్మారం, సుద్దాల, మారుపాక, వేములవాడ గ్రామాలలో సభలు, సమావేశాలు జరిపి రైతులు ఎదుర్కొంటున్న కరువుపరిస్థితుల నివారణకు చేపట్టవలసిన కరువు పనుల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురాగలనని చెప్పారు.

ఈ ప్రాంతానికి తోడ్పడగల నిమ్మపెల్లి మూలవాగు ప్రాజెక్టును నార్లవ పంచవర్ష ప్రణాళికలో చేర్పించేందుకు తగు ప్రయత్నాలు జరుగుచున్నవని మరియు కరువు పనులలో భాగంగా చిన్నతరగతి చెరువుకుంటల మర్మతుకు కొరకు మన తాలూకా పరిధిలోనికి వచ్చిన దబ్బు చాలా తక్కువగా యుండనీ అయినప్పటికి ఇంతవరకు దానిని సద్వినియోగం చేయకపోలేదు అంచేత కరువు పనులకొరకు వెంటనే ప్రభుత్వం తగు కృషి చేయుటకు ఒత్తిడి తీసుకురాగలనని చెప్పారు

తాము ఎన్నుకున్న నాయకులు తిరిగి తమ పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చారని తెలియగానే గ్రామ ప్రజలు వారిని కలుసుకొని తమ తమ సమస్యలపై మెమోరాండములు ఇచ్చారు.

తాలూకాలో కరువు పనుల కొరకు నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానములు చేయబడినవి.

యువజన సంఘంచే రాత్రి పాఠశాల

తల్మల చెరువు యువజన మహాసభచే తీర్మానం

కల్మలచెరువు, నవంబరు 21

నల్లగొండజిల్లా, కొడాజగిరి తాలూకా కల్మలచెరువు గ్రామ యువజన మహాసభ ఈ నెల 13 వ తేదీన శ్రీ బెడిదల చినఅక్కిరెడ్డి అధ్యక్షతన జరిగినది. మహాసభకు 110 మంది సభ్యులు పాల్గొన్నారు.

తాలూకా యువజన సంఘ అధ్యక్ష, కార్యదర్శులైన శ్రీ నిత్య నారాయణరెడ్డి, శ్రీ పి. మురళీధర్‌లు పాల్గొని మహాసభ ప్రాముఖ్యతను, యువజన సంఘ నిర్మాణం ఆశయాలను గురించి వివరించారు

తర్వాత వర్షం జరిగినప్పటికీ దీర్ఘంగా చర్చించిన కరువుపై గ్రామస్థులను ఇస్తున్న వందవారి సరిపోయులేదు కాబట్టి అదనపు కోటా మంజూరు చెయ్యాలని. నిర్మాణములో వున్న పాఠశాల భవనమునకు రేకులు వెంటనే మంజూరు చేసి, భవన నిర్మాణము పూర్తి చేయించాలని, కల్మలచెరువునుండి గరిడేపల్లి వెళ్లే రోడ్డు ఎని పూర్తి చేయించాలని, బంగారాయి పాలెంబోరు మోటారులను నాగార్జున సాగర్ కాలువలకు ఎట్టాలివ్వాలని, వృద్ధులకు రావల్సివున్న పెన్షన్‌లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానములు చేయబడినవి.

యువజన సంఘ ఆధ్వర్యములో రాత్రి పాఠశాల నొర్చ దారిని స్థాపించి కొంతమందికయినా చదువు నేర్పాలని నిర్ణయము తీసుకోబడినది.

అధ్యక్షులుగా శ్రీ కె. రామస్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. రామయ్య, కార్యదర్శిగా శ్రీ కె. సత్యనారాయణరెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ యం. కోటయ్య, కోశాధికారిగా శ్రీ వుమ్మడి వెంకటేశ్వరరెడ్డి సభ్యులుగా శ్రీయుతులు చిదానం, నటరాజు, వెంకయ్య, రామనాథం చిదానందను అక్కిరెడ్డి, రామణయ్య, కె. కిషన్ రావుగారలు 11 మందితో కార్యవర్గ మును ఎన్నుకున్నారు.

ఎ. శ్రీరాములు పార్టీ నుండి బహిష్కరణ

సిద్దిపేట తాలూకాలో

సిద్దిపేట, నవంబరు 21

ఎ. శ్రీరాములు పార్టీ విధించిన కార్యక్రమాలవల్ల సిద్దిపేట తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం పార్టీ సభ్యత్వంనుండి ఆయనను తొలగించుతూ తీర్మానం చేసింది.

ఆ తీర్మానంలో యిలా వుంది.

"శ్రీరాములు కొండపాక యూనిట్ కార్యదర్శిగా ఉంటూ, యూనిట్ సభ్యులతో గ్రూపులు ఏర్పరచి యూనిట్ తీర్మానాలను అమలుపర్చకుండా తాలూకా కార్యవర్గ సభ్యునిగా తాలూకాసమితి నిర్ణయాలను ధిక్కరించి పార్టీ వ్యతిరేకులతో కలసి, పార్టీ ఆశయాలకు వ్యతిరేకంగా, పార్టీ విచ్ఛిన్నతికి పాల్పడ్డాడు. గ్రామ పంచాయితీలో కాంగ్రెసు సర్పంచ్‌తో చేతులు కలిపి పంచాయతి ధనం దుర్వినియోగంతో సర్పంచ్‌ను సమర్థించినాడు. తాలూకా సమితి నిర్ణయాన్ని ధిక్కరించి వారికి యిచ్చిన నోటీసుకు సమాధానం ఇవ్వనందున పార్టీ సభ్యత్వంనుండి తొలగించుచు తాలూకాసమితి కార్యవర్గం నిర్ణయించింది.

రాజమండ్రిలో యల్. ఐ. సి ఉద్యోగుల ఆందోళన

రాజమండ్రి, నవంబరు 21

ఆటోమేషన్‌కి వ్యతిరేకంగా నూపే స్కేల్సు సవరించాలని వగైరా కోర్కెల కోసం కేంద్ర యూనియన్ ఆదేశానుసారం స్థానిక ఎల్. ఐ. సి. మూడు, నాల్గుతరగతుల ఉద్యోగులు ఆఫీసు గేటువద్ద ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శన డిసెంబరు 5 వ తేదీ వరకు ప్రతి సోమవారం, శుక్రవారం జరిపి అప్పటినుండి నిరవధికసమ్మె చేస్తారు.

తంతి తపాలాశాఖ సాంస్కృతికోత్సవాలు

శ్రీకాకుళం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పోస్టు అండ్ టెలిగ్రాఫ్‌సర్కిల్ క్రీడా సాంస్కృతిక కోత్సవాల సందర్భంలో ఇటీవల ఎన్. జి. ఓ హోమ్‌లో శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను సభా సమితి ప్రదాన సభ జరిగి ది.

డివిజనల్ ఇంజనీర్ శ్రీ డి. రామరత్నం స్వాగతం చెప్పారు

శ్రీ టి. యస్ ప్రకాశరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు.

శ్రీమతి యస్. కౌశల్య (ప్రభుత్వ ట్రెయినింగ్ కళాశాల ప్రిన్సిపాల్) బహుమతి ప్రదానం చేశారు.

సబ్‌డివిజనల్ ఆఫీసరు శ్రీ డి మొహమ్మద్ ఉస్మాన్ వందన సమర్పణ చేశారు.

అనంతరం మయసభ, రిక్షాబాలా, ఏకపాత్రాభినయాలు "చివరకు మిగిలింది" నాటిక ప్రదర్శనలు జరిగాయి

పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఎంతో ఉల్లాసంతో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేశారు.

విజయనగరంలో నాటకపరిషత్ ఉత్సవాలు

విజయనగరం, నవంబరు 22

విజయనగరం. శ్రీ విజయరామ నాటక కళాపరిషత్ వత్సర్ధ నాటకోత్సవం నవంబరు 29 నుండి డిసెంబరు 2 వ తేదీ వరకు జరుగుతుంది ఈ సందర్భంలో 7 నాటకములు, 8 నాటికలు ప్రదర్శింపబడుతవి.

గ్రంథాలయ వారోత్సవం

విజయనగరంతాలూకా జగారం శ్రీ రామజయంతి గ్రంథాలయంలో రేనెల 14 వ తేదీ గ్రంథాలయ వారోత్సవం జరుపబడుతుంది. శ్రీ తలుమూరి సింహాద్రి అప్పలనాయుడు సభకు అధ్యక్షత వహించారు

సభలో శ్రీ పి నాంబరావు, శ్రీ. రామారావు పండితులు ప్రసంగించారు.

నారాయణరెడ్డికి సన్మానం

విజయనగరంలో డాక్టర్ సి. నారాయణరెడ్డికి ఇటీవల సన్మానం జరుపబడింది సభకు శనివరుండలి సద్భుపి శ్రీ కూర్మారావుగారు అధ్యక్షత వహించారు

బంజరు సాగుదార్ల తొలగింపు

శ్రీశైలం ప్రాజెక్టు మునకదార్ల పేరుతో జరిగే అరాచకాన్ని ఆపాలని విజ్ఞప్తి

కొల్లాపురం, నవంబరు 22

దాదాపు 20 సంవత్సరాల నుండి సాగుచేస్తున్నవారిని భూముల నుండి తొలగించి - శ్రీశైలంప్రాజెక్టు మునక రైతులకు భూములు యిచ్చే పద్ధతి స్వస్తి చెప్పాలని మహబూబ్ నగర్ జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కె గోపాలరావు రాష్ట్ర రెవిన్యూ మంత్రికి యిచ్చిన మెమోరాండంలో పేర్కొన్నారు.

రాష్ట్ర రెవిన్యూ మంత్రి కొల్లాపురం వచ్చిన సందర్భంలో మెమోరాండం యివ్వబడింది.

ఆ మెమోరాండంలో యిలా వుంది :

శ్రీశైలం ప్రాజెక్టునిర్మాణంత్వరలో పూర్తి కాబోతున్నదని ఈ తాలూకాలోని ప్రభుత్వ భూములను ఈ ప్రాజెక్టు క్రింద మునిగే గ్రామాల రైతులకు కేటాయించాలని ఆర్డరు వేయబడింది. 20 సం॥ పైగా సాగులోనున్న బీదరైతు, వ్యవసాయ కూలీలు పోడు గొట్టి సేద్యము చేసుకొని జీవనాధారంగల భూములను పట్టాలు చేయ నిరాకరింపబడినవి. వీరిని తొంగించి నీటిమునక బీద రైతులకు, వ్యవసాయకూలీలకు కట్టబెట్టుట కేవలము అన్యాయము మునకనీటి ప్రాంత ప్రజలు మరియు స్వాధీనములోనున్న బీదరైతుల మధ్య తగాదాలకు దారితీయును. బీదరైతులు, వ్యవసాయకూలీలు ఏ భూములను సాగు చేస్తున్నారో వారి పేరనే పట్టాలివ్వాలి

కృష్ణానది ఒడ్డుననున్న ఈ తాలూకా గ్రామాలు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణములో మునుగునని ఆయా గ్రామాలలో ఎలాంటి అభివృద్ధినులు చేయకూడదని, అ రైతాంగానికి ప్రభుత్వం అప్పులివ్వకూడదని ఆర్డర్లు వేశారు. దీనివల్ల ప్రవేటు అప్పులుకూడదొరుకుట లేదు తత్ఫలితంగా ఏటిగడ్డ గ్రామాల రైతాంగము జీవితము దుర్భరమైపోయింది. ప్రభుత్వందగ్గర డబ్బులేక శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణము నిర్విఘ్నంగా ఎప్పటికి పూర్తి అయ్యేది చెప్పశాలనందువల్ల రైతులు విసికి పోతున్నారు 1974 సం॥నరికు కూడ నిర్మాణము పూర్తి అయ్యే సూచనలు కానరావటంలేదు. అట్టిరైతులకు ఇబ్బందులుకల్గించేపై ఆర్డర్లన్నిటిని వెంటనే ఉపసంహరించుకొని వారి భవిష్యత్తును అంతరాయం కలుగకుండా కాపాడాలని ఆ మెమోరాండంలో పేర్కొనడం జరిగింది

పదవీ విరమణ చేసిన టీచరుకు సన్మానం

వినుకొండలో

వినుకొండ, నవంబరు 22

వినుకొండలోని జిల్లాపరిషత్ హైస్కూలులో ఎనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ జంధ్యాల కృష్ణమూర్తికి నవంబరు 17 వ తేదీ సన్మానం జరిగింది.

ఈ సందర్భంలో రు. 1116 లు యిచ్చి ఘనంగా సత్కరించారు.

సభకు శ్రీ ఎ. వి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

కేరళ, మద్రాసు విద్యుత్ బోర్డు అధికారుల చర్చలు

తిరువనంతపురం, నవంబరు 20

కేరళ విద్యుత్‌ను మద్రాసుకు అమ్మే విషయమై ఒక ఒప్పందాన్ని పూర్తి చేసేందుకై యీ నెల 25 న సమావేశం జరుగుతుంది.

ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల విద్యుత్‌బోర్డు అధికారులు, ప్రభుత్వ అధికారులు పాల్గొంటారు

వేసవికాలంలో మొత్తం 400 మిలియన్‌ల యూనిట్ల విద్యుత్‌ను మద్రాసుకు కేరళ సప్లయి చేయగలదని కేరళ విద్యుత్ బోర్డుద్వారా తెలుస్తోంది. మద్రాసుకు మూడు వందల మిలియన్ యూనిట్లు మాత్రమే అవసరముంది యూనిట్‌కు 4.5 పైసలను కేరళ డిమాండ్ చేసింది. కాని, మద్రాసు ఐదారు అర్కువధరకు కోరుచున్నది.

విద్యుత్ కర్మాగారాల వినియోగంపై కేంద్రమంత్రి విచారం

న్యూఢిల్లీ, నవంబరు 20

దేశంలోని విద్యుత్‌యంత్రాలను తయారుచేసే 4 కర్మాగారాల శక్తిని వినియోగించుకొని వృద్ధిచ్చే కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు తన విచారాన్ని వ్యక్తం చేశారు

విద్యుత్. నీటి పారుదలపై గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ అహ్మద్ యీ విషయాన్ని వెల్లడించారు.

ఈ నాలుగు కేంద్రాలు ఒకటి హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ భోపాల్‌లో, మిగిలిన మూడు కేంద్రాలు, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌క్రింద హైదరాబాద్, హరిద్వార్, తిరుచినాపల్లి వద్ద భారీ ఖర్చుతో నెలకొల్పబడ్డాయని అన్నారు.

చంద్రప్రసాద్‌కు సన్మానం

మోపిదేవిలో

మోపిదేవి, నవంబరు 22

ఇటీవల సోవియట్ రష్యా పర్యటించి వచ్చిన కృష్ణాజిల్లా యువజన నాయకుడు శ్రీ చంద్ర ప్రసాద్‌కు మోపిదేవి ప్రదర్శన యూనియన్‌వారు సన్మానం చేశారు.

సభకు శ్రీ కావూరి పటుంబరావు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ ప్రసాద్ తన సోవియట్ పర్యటనానుభవాలను వివరించారు.

సభానంతరం టీపార్టీ విందు జరిగింది.

ప్రాథమిక హక్కుల విభాగం సవరణలు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో అభిప్రాయభేదాలు

న్యూఢిల్లీ, నవంబరు 20

ప్రాథమిక హక్కులకు సంబంధించిన రాజ్యాంగంలోని విభాగాన్ని పార్లమెంటువ్వారా సవరించేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించే విషయమై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో నేడు అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి.

పార్లమెంటుకు అలాటి హక్కు ఏదీలేదని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ పి. ఎస్. పి. సభ్యుడు నాథ్‌పాయ్ ప్రవేశపెట్టిన బిల్లును సెలెక్టు కమిటీకి సంపేందుకు కాంగ్రెసు ప్రభుత్వం అమోదింపదంటం ఏమంత తెలివైనదని కాదేమోనని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని సీనియర్ సభ్యులు కొందరు వాదించారు.

పార్టీ కార్యవర్గాన్ని సంప్రదించకుండా ప్రభుత్వం ఇందు కంగీకరించినందుకు వారు విచారాన్ని వ్యక్తం చేశారు.

నవంబరు 29 న సెలెక్టు కమిటీ రిపోర్టును లోక్‌సభ పరిశీలించే ముందుగానే పార్టీ కార్యవర్గం ఈ విషయమై చర్చించాలని అంగీకరించబడింది.

ఈ బిల్లును అశయపరంగా తాము వ్యతిరేకించక పోయినప్పటికీ, న్యాయ సూత్రాల రీత్యా తాము అభ్యంతరం తెలుపుతున్నామని వారన్నారు.

ఈ బిల్లును వామపక్ష భావాలుగల కమ్యూనిస్టు, పి.యస్.పి లు బలపర్చినప్పటికి స్వతంత్రపార్టీ వ్యతిరేకించవచ్చును.

గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభలు

డిసెంబరు 1. 2 తేదీలలో, ఒంగోలులో

ఒంగోలు, నవంబరు 21

గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ 31వ మహాసభలు డిసెంబరు 1. 2 తేదీలలో ఒంగోలులో జరుగుతాయి.

మహాసభలకు ఆంధ్రా యూనివర్శిటీ మాజీ రిజిస్ట్రారు శ్రీగోపాలస్వామి నాయకుడు, విశాలాంధ్ర సంపాదకులు శ్రీ వేమూరి శ్రీకృష్ణ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వర్మ, పి వి యన్. దన్‌లను ఆహ్వానించారు.

రేపల్లెతాలూకా టీచర్సు గిల్డు సమావేశం

రేపల్లె, నవంబరు 21

రేపల్లెతాలూకా టీచర్సుగిల్డు కార్యవర్గ సమావేశం రేపల్లెలో ఇటీవల జరిగింది. శ్రీ వి. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు కరువుభత్యం పెంచినది. లోగడ వాగ్దానం ప్రకారం రాష్ట్రప్రభుత్వంకూడా కేంద్రంతో సమానంగా కరువుభత్యం పెంచాలని సమావేశంలో తీర్మానం జేశారు.

ఇంకా పలు సమస్యలపై సమావేశంలో తీర్మానాలు చేయబడినవి.

విజయనగరంలో పోలీసుల దోపిడీ

విజయనగరం, నవంబరు 21

విజయనగరం రైల్వేస్టేషన్ సమీపంలో ఈ మధ్య ఇద్దరు పోలీసులు అర్ధరాత్రి సమయంలో ఒకఆసామిని ఇంటించి.ఆయన వద్ద వున్న కొన్ని వందల రూపాయలు రాజేయగా ఆయన కేకలు పెట్టుచుండగా ప్రజలు చేరి, ఒన్‌టౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. వి. రాజుకు అప్పగించారు తదనంతర వారిపైన ఎంక్వయిరీ జరిపి, నిజానిజాలు సస్పెన్షన్‌లో పెట్టినట్లు తెలుస్తున్నది

మొక్కలలోని ఆత్మ పరిరక్షణ శక్తి

—రూబెన్ స్పెండియారోవ్

మొక్కలను కాపాడేందుకు క్రిమి సంహారక రసాయనాలను అతిగా వాడడం మనుష్యుని ఆరోగ్యానికి నష్టం. ఈ రసాయనిక విషాల "ఖర్చు" వలన ప్రకృతిలోనే వున్న సమతూక స్థితి భంగ పడుతుంది ఉపయోగకరమయిన ఎన్నో పక్షుల్ని కీటకాల్ని అవి వంపేస్తాయి. దానితో రోగాల నుంచి మొక్కల్ని కాపాడడం మరింత కష్టం అవుతుంది. పైగా యీ రసాయనాల వలన ఫలితాలు శాశ్వతం కాదు. వానిని జీర్ణించుకొనే శక్తిని ఆ కీటకాలు అలవరచుకుంటాయి. అనేకరసాయనద్రవ్యాల వుపయోగం అంతకంతకు పెరుగుతూన్నా వే వ్రేరు తెగుళ్ళకు కారణాలైన క్రిములు మొత్తం పంటలో సగంవరకు మింగేస్తూనే వున్నాయి.

అందుచేత, మొక్కలలో వుండే స్వయం రక్షక ప్రక్రియలను వుపయోగించుకొని, తెగుళ్ళను నిరోధించగల రకాలను వృద్ధి పొందించడం అవసరం. నిరోధకశక్తి ఎక్కువగా వున్న జాతి మొక్క అయితే, రక్షక రసాయనాల వుపయోగం తక్కువ వుంటుంది. ఆ కొద్దిపాటికూడా అధిక ప్రయోజనకరం అవుతుంది.

రోగనిరోధ లక్షణాలు

కొన్ని రకాల మొక్కలలో రోగ నిరోధక లక్షణం వుండడమూ, మరికొన్ని రకాలు సులభంగా రోగాలకు గురికావడమూ జరుగుతూంది. దీనికి వానిలోవల వున్న ఏ జీవ రసాయనిక ప్రక్రియ కారణం? సోవియట్ విజ్ఞాన పరిషత్తు యొక్క బాల్‌లోని జీవ రసాయనిక సంస్థకు చెందిన వృద్ధ రోగ రాహిత్య పరిశోధనాగారంలో యీ సమస్య మీద పరిశోధనలు జరుగుతున్నాయి ఫీటోన్ సిడ్స్ అనే అంటీ-బయోటిక్ పదార్థాల సాయంతో మొక్కలు తెగుళ్ళనుంచి ఆత్మ రక్షణ చేసుకుంటున్నాయని బాలా కాలంగా తెలుసును. ఐతే మొక్కల రోగ రాహిత్యానికి యీ పదార్థాలు ఏవిధంగా పనిచేస్తున్నాయో, ఇటీవలే పరిశీలన చేసి వివరించారు తెలుపుతూవచ్చారు. మొక్కల ధాతుపండలం రోగగ్రస్తం అయినప్పుడు ఏదో ఒకరకంగా అనేక అంటీ బయోటిక్ పదార్థాలు ఏర్పడితాయని ప్రొఫెసర్ మెట్లిన్‌స్కీ ఎరిగోధనశాల కనుగొంది. ఆ పదార్థాలు తెగుళ్ల క్రిములు సులభంగా నష్టపోతేలేదు త్వరగా జబ్బులకు గురి అయ్యే వానిలోనూ నిలదొక్కుకోగల వానిలోనూ మార్పు సంరక్షక పదార్థాలు ఉత్పత్తి అయినా, నిలదొక్కుకోగల మొక్కలు క్రిములు దాడి తగలగానే సంరక్షక పదార్థాలను విశేషంగా వేగంగా తయారు చేసుకొంటాయి.

అయితే ఆ మాదిరి పదార్థాలను తయారు చేసుకోవడం ఒక్కటే అత్మ పరిరక్షణను మొక్కలు అవలంబించే మార్గం కాదు. రోగగ్రస్తములైన మొక్కలలో క్లోరోఫిల్ పదార్థాలు సృష్టికావడం మీదనే ఆధారపడి వుండదు. ఆత్మ పరిరక్షణకే అనేక ప్రతిక్రియా వర్యలు నడుస్తాయి వానిప్రాతిపదిక మీద రోగరాహిత్యం కలుగుతుంది, ఆ ప్రతిక్రియాత్మక క్రియలు ఒక నిర్దిష్టమైన పాత్రను నిర్వహిస్తాయి

తెగుళ్ళనుండి తట్టుకొనే శక్తి

పుల్ల విరుగుడు తెగులు నుంచి తట్టుకొనే మొక్కల రసాయనిక స్వభావాన్ని పరిశీలిస్తూ శాస్త్రజ్ఞులు ఈ విషయం తెలుసుకొన్నారు. ఈ తెగులు వ్యాప్తిచేసే హెచ్చుపనిష్టం కరిగిస్తుంది. అంటురోగాన్నుంచి రక్షించుకొనేందుకు జరిగే ప్రతిక్రియ యిలా వుంది.

నేలలోంచి తెగులు క్రిములు చొరబడుతూంటే ప్రతిక్రియగా మొక్కల వేళ్ళలో సుబెరిన్, లిగ్నైన్‌లు తయారు అవుతాయి. ఆ తెగులు క్రిములు వాహికలలో వ్రవేశించాయా పైన చెప్పిన పదార్థాలు అడ్డుకట్ట వేసి యింక ముందుకు కదలనియ్యవు. దీని వలన జరుగకపోతే విషపదార్థాలు తయారవుతాయి

మొక్కలలోని ఆత్మపరిరక్షణ ప్రక్రియలను విశేషరూపంలో ఉపయోగించుకోగల దానికి యింకా సమయం రాలేదు కాని, యీ విషయంలో కొంత పురోగతి సాధించబడింది ఉదాహరణకి - యంత్రోపకరణాల వలన తెగినప్పుడు ఉర్లగడ్డలలోనూ, కూరలలోనూ కనిపించే అంటీ బయోటిక్ పదార్థాలను పరిశీలించగా పదార్థాల సృష్టికి వేగపరిచేందుకు సుసమర్థములైన పద్ధతులను విస్తరించే దుందుకు వీలుచిక్కింది.

మొక్కలలోని ఆత్మపరిరక్షణ ప్రక్రియలను విశేషరూపంలో ఉపయోగించుకోగలగడానికి యింకా సమయం రాలేదు కాని, యీ విషయంలో కొంత పురోగతి సాధించబడింది ఉదాహరణకి - యంత్రోపకరణాల వలన తెగినప్పుడు ఉర్లగడ్డలలోనూ, కూరలలోనూ కనిపించే అంటీ బయోటిక్ పదార్థాలను పరిశీలించగా పదార్థాల సృష్టికి వేగపరిచేందుకు సుసమర్థములైన పద్ధతులను విస్తరించే దుందుకు వీలుచిక్కింది.

ఆహారోత్పత్తికి ఎరువుల అవశ్యకత

ఎరువుల ఆర్థిక పునరుజ్జీవనమెట్లు కల్గును? భారతదేశంలో రసాయనిక ఎరువుల సహాయంతో విజ్ఞానపంథుడైన ధారణీయుడు వ్యవసాయక పక్షవాన్ని ఎట్లు చూడ గలుగుచున్నాడు?

ప్రస్తుత పరిస్థితులలో ఇది ఆశ్చర్యకరమైన విషయమే. 1980 వ సంవత్సరాలకి పూర్వము దేశమంతటా నామమాత్రంగా మాత్రమే రసాయనిక ఎరువులు ఉపయోగించబడేవి. అభివృద్ధి పొందుతున్న వ్యవసాయదారుడు అధిక ఉపయోగించే అంత ఇటీవల 1952-53 సంవత్సరాలలోనున వ్యవసాయదారులు 66,000 టన్నులు మాత్రమే రసాయనిక ఎరువు మొక్కల పోషక పదార్థంగా వినియోగింపబడింది. ఇక 1964-65 సంవత్సరాలలో ఇది 11 రెట్ల పెరిగి 72,0000 టన్నులు అభివృద్ధిపొందింది. పరిశీలకులు అనుసరి చిత్రపటాలలో కర్రలు 1971 వ సంవత్సరంలో 4100 000 టన్నుల ఎరువులు వాడబడగలదని ఊహిస్తున్నారు. అంటే రైతుల పెట్టుబడి రూ. 100 కోట్ల నుండి యీ 576 కోట్ల రూపాయలవరకు పెరుగుచుంది. ప్రపంచపు సరాసరి హెక్టారు ఒక్కంటికి 24.11 కి.గ్రా. అయితే భారతదేశంలో హెక్టారు ఒక్కంటికి 3.48 కి.గ్రా. ఎరువులు మాత్రమే వాడబడుతూంది

వాస్తవంగా ఎరువులు బాగా వాడకంలోకి వస్తూంది. కాని ఇంకా కొంతకాలం మనం వేచి ఉండక తీరదు.

ఆంధ్రప్రదేశ్‌లో 1959వ సంవత్సరమున రసాయనిక ఎరువుల ఉత్పత్తులు 200000 టన్నులు, 1962-63 లో 450000 టన్నులు నుండి నేడు రమారమి 1,000 000 టన్నుల వరకు పెరిగింది. ఇంతేగాక పూర్తిగా హార్కెడ్ అమ్మోనియం సల్ఫేటు, నైట్రేట్ డై అమ్మోనియం ఫాస్పేటు, వివిధ వాళ్ళలో నైట్రోజన్, ఫాస్పేటు చేరిన మూడు అమ్మోనియం ఫాస్పేటు రకాలు మొదలైన వాటితో నిండియుంది

భారతదేశంలో భూమి అధికశాతం నాశనమై కొరతపడుతున్న ప్రపంచంలో అన్ని దేశాల కంటే హెక్టారు ఒక్కంటికి అత్యల్ప పరిమాణం దిగుబడి అవుతూంది. ఇది శోచనీయరహస్యమైన విషయము. ఎందుచేత, లేదిగి లేదిగి అభివృద్ధికంగా సాగుబడి చేయబడిన నేలలు నిస్సారమైపోయి, నీటి కంటే కూడా ఎరువుల అవసరం అధికంగా కన్పిస్తూంది. ఒక్క ఎరువులు మాత్రమే ఈ పరిస్థితులను మార్చగలవు. వ్యవసాయ రంగంలో హెక్టారు ఒక్కంటికి అత్యల్పంగా వస్తూన్న దిగుబడిని గూర్చి నిపుణులు అనేక కారణాలను చెప్పుకుంటున్నారు. పాత పద్ధతులలో తక్కువ పలసాయాన్నిచ్చే పంటలను వేయుట, పొతరకాల వ్యవసాయక పనిముట్లు వాడకము దుక్కికి, రవాణాకు పంట కొట్టడానికి పశుశక్తిని వినియోగించుట, బాలీచాలని పెట్టుబడి వీటితోపాటు రైతులు ఎక్కువగా అప్పులపాలవటము - భూమిహక్కు భుక్తములకు భద్రత లేకపోవుట వ్యవసాయదారులకు అసంపూర్ణమైన ఆహారము మొదలైనవి. భారతదేశంలో 10 మిలియన్‌ల వ్యవసాయదారులు అనుభవిస్తూన్న కష్టనష్టాలివి. ఇవి తక్కువదశాలంటే అనేక దశాబ్దాల పాటు ఆర్థికాభివృద్ధి కలగాలి.

భారత దేశంలో నైట్రోజన్, ఫాస్పేటు పొటాసిక్ ఎలిమెంట్సు రూపంలో సగటున 8 మిలియను టన్నుల మొక్కల పోషక పదార్థము వంటలవల్ల వ్యయమవుతూంది. 1.5 టన్నుల వచ్చి ఎరువు మూలకంగా భూసారం పునర్వ్యవస్థీకరణ జరుగుతూంది సూక్ష్మంగా చెప్పాలంటే సాలీనా ఏంటలవల్ల 6.5టన్నులకుపైబడిన పోషకపదార్థాలు వ్యయమవుతున్నాయి.వీటినితిరిగిపొందింపజేయాలి.

ఈ పరిస్థితులలోనే ఎరువులు విప్లవాత్మకమైన కాటలిస్టుగా పనిచేస్తుంది భారతీయ వ్యవసాయ పరిస్థితులను అనుసరించినట్లు రసాయనిక ఎరువు10టన్నులఅదనపు ఆహారధాన్యాలవుత్పత్తికి సహకరిస్తుంది.

కోర్ మండల్ వారి గ్రోమోర్ రసాయనిక ఎరువును వాడుటవల్ల ప్రతి రైతు తాను వెచ్చించిన ప్రతి ఒక్క రూపాయి మీద రు. 3 లు నెలవలు రు. 4 వరకు ప్రతిఫలాన్ని పొందుచున్నాడు.

వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో భారతీయ ప్రభుత్వపువారి ప్రణాళికక్రింద ఎరువుల ముఖ్య పాత్రను వహించగలదని విశ్వసింపుచూంది. మొత్తము సాగుబడి నేలను 82 మిలియనుల యకరాలనుండి 100 మిలియనుల యకరాలవరకు పెంచి ఆహారోత్పత్తి మరి 25 మిలియనుల టన్నులు అధికమవుతాయని అంచనావేయబడింది

దీనికిగాను 32 మిలియనుల యకరాల విస్తీర్ణంలో హైబ్రీడ్ మరియు అధికంగా దిగుబడినిచ్చే పంగడాలను ఉపయోగింపనీ. 30 మిలియనుల యకరాల విస్తీర్ణంలో అభివృద్ధి కావింపబడిన విత్తనాలను నాటి త్రివ్ర గూడుపు కృషిమీద మరి 12 మి. యకరాల విస్తీర్ణంలో క్యాష్ క్రాపులు (నగదు పంటలు) మీద ఆధారపడి వుంది. ఇట్టి పెద్ద ప్రణాళికను ఎక్కువగా నైట్రోజన్, దానికి తగ్గ ఫాస్పేటిక్, పొటాసిక్ ఎర్టిలైజర్లు, పూడికనాసులు అవసరము. మొదటి 32 మి

విశాలాంధ్ర

1968, నవంబరు 23 శనివారం

గోయంకా కబంధహస్తం

భారత ఆర్థిక వ్యవస్థనంతా తమ గుప్పెటలో పెట్టుకున్న కొద్ది గుత్తకుటుంబాలలో గోయంకాకుటుంబం ఒకటి ముఖ్యంగా పత్రికా పరిశ్రమలో గోయంకా పెత్తనం అవ్యాహతంగా సాగిపోతోంది.

ఇప్పుడు వెల్లడౌతున్న విషయాల ననుసరించి, ఉక్కు పరిశ్రమలో సైతం గోయంకా కబంధహస్తం వ్యాపించినట్లు స్పష్టమౌతున్నది.

ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో 10 కోట్ల రూపాయల విలువైన వాటాలు కొనటంలో గోయంకా అవలంబించిన పద్ధతులు గమనిస్తే బ్యాంకింగ్ వ్యవస్థ, గుత్తవర్గాల కెలా బానిసగా పనిచేస్తున్నదో బోధపడుతుంది.

ఈ వాటాలను కొనటానికి వివిధ బ్యాంకుల నుండి 2.69 కోట్ల రూపాయలు గోయంకా అప్పుగా పొందాడు. ఈ వాటాలను హామీలుగా పెట్టి, బ్యాంకుల నుండి తిరిగి పెద్ద మొత్తాలను అప్పుగా సంపాదించాడు. ఈ వాటాలను సైతం నేరుగా తన పేరునగాక, తన బంధు మిత్రుల పేర, కుటుంబ సభ్యులపేర, ఇతరుల పేర కొనుగోలు చేశాడు.

ఇంత జరుగుతున్నా రిజర్వు బ్యాంకు 1967 కు గాని ఈ వ్యవహారాన్ని పసిగట్టలేదు. అప్పుడైనా ఏమి చేసింది? ఇకముందు అదనంగా వాటాలను కొనేదిలేదని గోయంకా నుండి హామీని పొందిందట! క్రమబద్ధంగా ఈ వాటాలన్నిటిని గోయంకాచే అమ్మించటానికి నాటినుండి నేటివరకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదట!

ఇవన్నీ ఉపప్రధాని మురార్జీ, లోక్ సభలో అంగీకరించిన విషయాలు. ఇంకా వెలికిరావలసినవి ఎన్నో?

గోయంకా పన్నులఎగవేత ఎంత? తిరుపతి దేవస్థానం నిధులను, వాటాల కొనుగోలుకు గోయంకా వాడుకోలేదా? కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి గోయంకా ఎన్ని లక్షలు నిధి ఇచ్చాడు? కాంగ్రెసు నాయకులకు- గోయంకాకు గల లావాదేవీలు ఎట్టివి?

సరిగ్గా ఇదే సమయంలో గుజరాత్ దిన పత్రికల కొనుగోలుకు గోయంకా చేసిన యత్నంకూడా వెల్లడైంది. జనసత్తా, లోక్ సత్తా పత్రికలకు చెందిన, రమన్‌లాల్ సేర్ కోరికమీదనే తానీ ప్రతిపాదన కంగీకరించానని, తనంతట తాను గుత్తాధికారానికై ప్రయత్నించలేదని గోయంకా చేసే వాదన అర్థరహితం.

ఆ పత్రికలను నిలబెట్టే పేరుతో వాటిపై పెత్తనం సంపాదించేందుకు గోయంకా సిద్ధపడ్డాడు అనేదే ముఖ్య విషయం.

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంవల్ల చిన్న పత్రికలు ఆర్థికంగా నిలవలేకపోతున్నాయి. దానిని అవకాశంగా తీసుకొని చిన్న చేపను పెద్దచేప మ్రింగినట్లు, గుత్త కుటుంబాలు చిన్న పత్రికలపై పెత్తనం సంపాదిస్తున్నాయి. ఈ ధోరణిని నిరోధించాలంటే, గుత్తకుటుంబాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదే జరగడం లేదు.

అసలింత ఆస్తి గోయంకా ఎలా సంపాదించాడు? ముంద్రా, జైన్‌ల వలె వ్యాపారాలలో ఎన్ని అక్రమాలు, అన్యాయాలు కొనసాగించాడు? ఈ విషయాలన్ని బైటకు లాగవలసిఉంది.

బిర్లా, తాతా, జైన్, గోయంకాల వంటి గుత్త కుటుంబాల పట్టును నిర్మూలించనిదే, భారత ఆర్థిక వ్యవస్థ ఒక్క అడుగు ముందుకు సాగలేదు. భారత పత్రికా పరిశ్రమ, తన స్వేచ్ఛను నిలుపుకోలేదు.

ఈసమస్యను పరిశీలిస్తున్నాము అంటూ ప్రభుత్వం ఇచ్చే కాలయాపన సమాధానాలు ఎవరినీతృప్తిపరచలేవు.

ఏపరిస్థితులలోనూ గుజరాతీ దినపత్రికలు గోయంకా పెత్తనం క్రిందికి పోకుండా ప్రభుత్వం, సత్వరచర్యలు తీసుకోవాలి అదే విధంగా ఐరన్ అండ్‌స్టీల్ కంపెనీలో గోయంకా వాటాలన్నిటినీ వెంటనే ఆయన అమ్మివేసేటట్లు ప్రభుత్వంవత్తిడి చేయాలి. అసలిట్టి లావాదేవీలు, ఇంతకాలం ప్రభుత్వంకన్నుగప్పి ఎలా జరుగుతున్నవో పరిశీలించేందుకు ఒక విచారణ కమిషన్‌నుఏర్పరచాలి.

మోత్కూరు యువజన మహాసభ

రామన్నపేట, నవంబరు 22

నల్లగొండజిల్లా. రామన్నపేట తాలూకా మోత్కూరు గ్రామంలో శ్రీ యం. భాస్కర్ రావు అధ్యక్షతన స్థానిక ఆదర్శయువక మండలి ద్వితీయ మహాసభ అత్యంత ఉత్సాహ వాతావరణంలో జరిగింది

శ్రీ బి. సోములు (కార్యదర్శి) ద్వితీయ వార్షికనివేదిక సమర్పించారు.

మండలి కార్యదర్శి శ్రీ బి. సోములు ప్రసంగిస్తూ మండలి సభ్యులంత సమైక్యత సుహృద్భావాలతో ఒక సంఘటితశక్తిగా మెలగాలని దేశంలో నేడెదుర్కొంటున్న సమస్యల నిరుద్యోగాన్ని నిర్మూలించుటకు యువజన సమాఖ్యద్వారా దృఢ దీక్ష సంకల్పంతో కృషి చేయాలని అన్నారు.

మండలి అధ్యక్షులు శ్రీ యం. భాస్కర్ రావు కె. నరహరిరావు కె. పురుషోత్తం ప్రసంగించారు.

తదనంతరం రహస్య క్రిందిమనుగురితోకూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ ఆర్. వీరయ్య అధ్యక్షులుగా, శ్రీ పి. రామకృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎం హోరావు ప్రారంభోత్సవం చేశారు.

కె. నరహరిరావు కార్యదర్శిగా శ్రీయుతులు పురుషోత్తం, భాస్కరరావు శీలా నర్సయ్య సుందరరాజు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

బుజిలాపురంలో శాఖ మహాసభ

నల్లగొండ జిల్లా, రామన్నపేట తాలూకా, బుజిలాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ శాఖ మహాసభ శ్రీ మొగుళ్ళ రిష్టారెడ్డి అధ్యక్షతన అత్యంత ఉత్సాహ వాతావరణంలో జరిగింది. మహాసభకో 70 మంది పాల్గొన్నారు

సమావేశమునకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ డి. యాదగిరి. శ్రీ బి. సోములు హాజరై రాజకీయ రిపోర్టు యిచ్చారు. తదనంతరం 15 గురితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

కె. కృష్ణమూర్తి (కార్యదర్శి) ఎ. రెంకట్రాములు యం కిష్టారెడ్డి యం. ఎర్రయ్యతాలు ఎ. సత్తెయ్య పి. రాములు కె. పుల్లయ్య యం నర్సిరెడ్డి కె.వెంకయ్య కె.లింగయ్య ఎ. సత్తయ్య పి. జగన్నాథం కె. సత్తయ్య పోగూరూరు నర్సయ్య ఎ. వీరారెడ్డిగారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు

తెనాలి, నవంబరు 21

తెనాలి తాలూకా కొల్లూరు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ జనరల్‌బాడీ సమావేశం ఈ నెల 16 న కె. సుబ్బారావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కృపానందం హాజరైనారు. ముందుగా తాలూకా సంఘ నాయకులు శ్రీ చొప్పర పీటర్ సమావేశ అవసరాన్ని వివరిస్తూ కూలీరేట్లు పెంపుదలకు, సంఘ నిధికి ఒకరోజు పని చేయాలని తెలియజేసినారు. అనంతరం జిల్లా సంఘ కార్యదర్శి బి. కృపానందం యిటీవల ఎంజూబ్‌లో జరిగిన అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ మహాసభ ప్రాముఖ్యతను రాష్ట్ర సంఘ కార్యక్రమాన్ని వివరిస్తూ, తక్షణ కార్యక్రమంగా ఈ వరికోతల పనుల సందర్భంలో కూలీరేట్ల పెంపుదలకు, సంఘ నిధికి ఒకరోజు పనిచేసి నిధినిసమకూర్చాలని కార్యకర్తలంతా గట్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కరెవరంలో

తెనాలి తాలూకా కరెవరం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ జనరల్‌బాడీ సమావేశం యీనెల 15 వ తేదీన శ్రీ మంచాల నరసింహారావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దొడ్డు కృపానందం హాజరై రాష్ట్రంలో జరిగిన బంధు, ఇండస్టలాడు, కూలీరేట్లు తదితర సంఘ కార్యకలాపాలను గూర్చి వివరిస్తూ, తక్షణ కర్తవ్యాలుగా వరికోతల సందర్భములో కూలీరేట్ల పెంపుదలకు వరికోతలద్వారా సంఘ నిధిని సమకూర్చాలని యీ సందర్భములో కార్యకర్తలంతా కదలి ఐక్యమత్యంతోపై కార్యక్రమమును జయప్రదముచేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం ఇళ్ళస్థలాల ఎట్టాలకొరకు మహజరు పెట్టాలనీ, తాలూకా వ్యవసాయ సంఘం ప్రచురించిన కూలీరేట్ల కరపత్రాలు పంచి 4 రూపాయల కూలీ కొరకు కృషి చేయాలనీ, వరికోతలద్వారా ఒకరోజు శ్రమ చేసి సంఘనిధి వసూలు చేయాలని తగు కార్యక్రమము నిర్ణయించుకున్నారు.

ప్రస్తుతం గ్రామములో ప్రచార సందర్భంగా రు.3½ రూపాయలుకూలీ యిచ్చుటకు రైతులు ముందుకు వచ్చి యున్నారు. దానిని 4 రూ. లుగా పెంచే కృషి చేయుటకు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం తరపున ప్రచారం జరుగుతూ వున్నది.

దాచేపల్లిలో వ్యవసాయ కార్మికసంఘ నిర్మాణం

పల్నాడు తాలూకా దాచేపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘ నిర్మాణము కొరకు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులైన శ్రీ బండ్ల ఆదాం అధ్యక్షతన సమావేశము జరుగుచున్నది.

గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శ్రీ కోలా సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. సంఘ నిర్మాణం, దాని అవశ్యకత, లక్ష్యాలను గురించి శ్రీ ఆదాం వివరించారు హాజరయిన సభ్యులు సంఘ నిర్మాణం విషయంలో చాలా పట్టుదల, ఉత్సాహం చూపారు. అప్పటికప్పుడే శ్రీ బండ్ల ఏసయ్య అధ్యక్షుడుగాను శ్రీ బండ్ల యోహాను ఉపాధ్యక్షుడుగానూ, శ్రీ బండ్ల జానయ్య కార్యదర్శిగానూ, బండ్ల కృష్ణయ్య సహాయ కార్యదర్శిగానూ యింకా బండ్ల వందనం, ఆనందరావు, నాగేంద్ర నారయ్య, చిల్కా ఆనందరావు, కొడిదేటి రత్నం, గురవయ్య గార్లతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది.

పెదరావూరులో

తెనాలి తాలూకా పెదరావూరు గ్రామ వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల విస్తృత సమావేశం యీనెల 16 న శ్రీ దాసాల కృష్ణమూర్తి అధ్యక్షత జరిగింది.

ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయకార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కృపానందం హాజరైనారు.

అనంతరం తక్షణ కర్తవ్యాలుగా ఈ వరికోతల తరుణంలో కూలీరేట్లు పెంపుదలకు ఈసందర్భంలో ఒక రోజు పనిచేసి తద్వారావచ్చిన శ్రమఫలితం, సంఘనిధికి యివ్వటానికి కృషిచేయాలని నిశ్చయించారు.

కార్యకర్తలు పై సమస్యలను చర్చించి తగురీతిగా జయప్రదం చేయుటకు తగు కార్యక్రమం తీసుకొన్నారు.

తాలూకా సంఘం ముద్రించిన కరపత్రాన్ని చదివి, వినిపించుతూ అదనపు కూలి కొరకు ప్రచారం జరుగుతూయున్నది.

సంఘనిధికి వరికోత

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా అంతర్వేదిపాలెం గ్రామంలో ఈ నెల 16 వ తేదీన వ్యవసాయ కార్మికులు 40 మందిమూడు ఎకరాలలో వరికోత కోసి తద్వారా వచ్చినది వ్యవసాయ కార్మికసంఘ నిధికి సమర్పించారు.

వెలువోలులో

దివి తాలూకా వెలివోలు గ్రామంలో 70 మంది హరిజన, వ్యవసాయ కార్మికులు స్థానిక కమ్యూనిస్టులు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వాన 7 ఎకరములు వరికోత కోసి, పనకట్టవేసి తద్వారా వచ్చిన రు. 245 వ్యవసాయ కార్మిక సంఘనిధికిసమర్పించారు

ఇది కాక స్థానిక వ్యవసాయ కార్మిక యువకులు మరొక రెండు ఎకరములు కోత కోసి నాటక కార్యక్రమం నిధికి చేకూర్చుకున్నారు.

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మికోద్యమంలో కదలిక

పలుగ్రామసంఘాలు కూలీరేట్ల పెంపుదలకై సమాయత్తం

అర్థగడ్డ, నవంబరు 22

కె. సి. కెనాల్‌క్రింద రెండవ పంటకు నీరు సరఫరా చేయాలని, అళ్ళగడ్డ తాలూకా రైతు సదస్సు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

నవంబరు 15 వ తారీఖున జరిగిన యీ సదస్సుకు 20 గ్రామాలనుండి 60 మంది కార్యకర్తలు హాజరైనారు.

రాష్ట్ర రైతు నాయకులు శ్రీ పూల సుబ్బయ్య, బదుకల్లు సదాశివన్ సభలో పాల్గొన్నారు.

కె. సి కెనాల్ క్రింద లోకలైజేషన్ నివారించాలని, పెనాల్టీలు రద్దుచ్చాలని, 40 గ్రామముల నుండి రైతులు మహజర్లు తీసుకువచ్చారు.

శ్రీ పార్వతీశం అధ్యక్షులుగా శ్రీ దాలి రెడ్డి కార్యదర్శిగా, 9 మందితో తాలూకా రైతుసంఘ కార్యవర్గం ఎన్నికైంది.

రైతుసంఘ సభ్యత్వం 1500 చేర్పించాలని, రైతులోకం పత్రికకు 100 చందాలు చేర్పించాలని నిర్ణయించారు.

రైతుసంఘసమస్యలపై హైద్రాబాదువెళ్ళి రాయవారవర్గంలో పెన్షనుకుఅళ్ళగడ్డతాలూకా నుండి ఆరుమందిని ఎన్నుకున్నారు.

గ్రామాధికార్ల పరీక్షల తేదీల ప్రకటనలో అధికార్ల నిర్లక్ష్యం

చందలాడి అభ్యర్థుల ఇక్కట్లు

దర్శి, నవంబరు 21

నెల్లూరుజిల్లాలో గ్రామాధికార్ల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నవంబరు 8 వ తేదీలోగా తమ దరఖాస్తులను పంపుకోవాలి. కానీ ఈ గడువును గురించి ఎవరికీ ఏమీ తెలియదు. ఈ పరీక్షల గడువుగురించి రెవిన్యూ అధికార్లు ముఖ్యకేంద్రాలన్నింటా ప్రకటనలు వేయడంగానీ, దండోరాద్వారా తెలియపరచడం గానీ చేయాలి. ఈ విషయంలో రెవెన్యూ అధికార్లు తమబాధ్యతలనువిస్మరించి నిర్లక్ష్యం చేయడం వల్ల చందలాడి మంది అభ్యర్థులకు ఈపరీక్షలకు కూర్చునే అవకాశం లేకుండాపోయింది

మామూలుగా ఈ నెల 15 వ తేదీవరకూ దరఖాస్తులు పంపడానికి గడువు వుంటుందని ఊహించి దరఖాస్తులు పంపుకున్న అభ్యర్థులు సైతం తమ దరఖాస్తులు నిరాకరింపబడతాయని ఆందోళన చెందుతూ ఉన్నారు రెవిన్యూ అధికార్లు బాధ్యతా రహితత్వప్రదర్శన వల్ల ఏర్పడిన ఈ పరిస్థితిని పై అధికార్లు గుర్తించి ఈ నెలాఖరు వరకూ అందే దరఖాస్తులను స్వీకరించడం ద్వారా తమకు న్యాయం కలిగించాలని వారు కోరుతున్నారు.

తె. సి. కెనాల్

రెండవ పంటకు నీటి సరఫరా

అళ్ళగడ్డ తాలూకా రైతుసదస్సు తీర్మానం

అళ్ళగడ్డ, నవంబరు 22

కె. సి. కెనాల్‌క్రింద రెండవ పంటకు నీరు సరఫరా చేయాలని, అళ్ళగడ్డ తాలూకా రైతు సదస్సు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

నవంబరు 15 వ తారీఖున జరిగిన యీ సదస్సుకు 20 గ్రామాలనుండి 60 మంది కార్యకర్తలు హాజరైనారు.

రాష్ట్ర రైతు నాయకులు శ్రీ పూల సుబ్బయ్య, బదుకల్లు సదాశివన్ సభలో పాల్గొన్నారు.

కె. సి కెనాల్ క్రింద లోకలైజేషన్ నివారించాలని, పెనాల్టీలు రద్దుచ్చాలని, 40 గ్రామముల నుండి రైతులు మహజర్లు తీసుకువచ్చారు.

శ్రీ పార్వతీశం అధ్యక్షులుగా శ్రీ దాలి రెడ్డి కార్యదర్శిగా, 9 మందితో తాలూకా రైతుసంఘ కార్యవర్గం ఎన్నికైంది.

రైతుసంఘ సభ్యత్వం 1500 చేర్పించాలని, రైతులోకం పత్రికకు 100 చందాలు చేర్పించాలని నిర్ణయించారు.

రైతుసంఘసమస్యలపై హైద్రాబాదువెళ్ళి రాయవారవర్గంలో పెన్షనుకుఅళ్ళగడ్డతాలూకా నుండి ఆరుమందిని ఎన్నుకున్నారు.

జయ్యారంలో

ఉగ్రవాదుల రాజీనామా

కమ్యూనిస్టుపార్టీలో చేరిక

మానుకోట, నవంబరు 21

వరంగల్‌జిల్లా మానుకోట తాలూకా జయ్యారం గ్రామానికిచెందిన శ్రీ యుతులు లింగాల రాములు చుండిగాల కందయ్య. తోకల రామస్వామి గునుగంటి రామచంద్రయ్య మల్లెబోయిన చిన్నయ్య. రామచల్లు వీరమల్లు గసగాని సీతారాములు గేహలిఫ్ సాయిద్. ఒక ప్రకటనచేస్తూ తాము విప్లవపథం త్యజించికి మోసపోయి మార్క్సిస్టు పార్టీలో చేరామని ఆ తర్వాత ఉగ్రవాద పార్టీలో చేరి అనుభవం మీద తిరిగి మార్క్సిస్టుల ఉగ్రవాదుల వాగాడంబరం గ్రహించి మాతృ సంస్థ అయిన కమ్యూనిస్టు పార్టీలో తిరిగి చేరుతున్నట్లు పేర్కొన్నారు.

ఆ ప్రకటనలో యిలా వుంది:

మేము రెండు సంవత్సరముల క్రితం అప్పుడు మార్క్సిస్టు కమ్యూనిస్టులుగా వున్న శ్రీ యర్రోజు రామయ్య. శ్రీబెడద చెన్నయ్య గారల తప్పుడు ప్రచారం నమ్మి భారత కమ్యూనిస్టు పార్టీనుండి వీరి మార్క్సిస్టు పార్టీలో చేరాము. భారత కమ్యూనిస్టుపార్టీ వారు రివిజనిస్టులనీ కాంగ్రెసువారితో కలసిపోయారని చెప్పిన మాటలు నమ్మాము.

ఈ సంవత్సరం పైవారు మార్క్సిస్టు పార్టీ నయా రివిజనిస్టుపార్టీ అయ్యిందని నాగిరెడ్డి విప్లవ కమ్యూనిస్టుపార్టీలో చేరవలమనని చెప్పారు. మమ్ములను ఏ కమ్యూనిస్టు నాయకత్వంతోగాక గ్రామంలోని కాంగ్రెస్‌లోని ఒక మురాఎంటు వుండండని. భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యులపై రాస్తే చీమందని చెప్పినారు. యిది మాకు ఆందోళన కల్గించింది. అందుకని మేము విప్లవ కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా యిస్తున్నాము తిరిగి మాతృసంస్థ అయిన భారతకమ్యూనిస్టు పార్టీలో చేరదలచాము.

బసవయ్య రాజీనామా

పల్లపల్లి, నవంబరు 21

1946 లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి, పార్టీయిచ్చిన కార్యక్రమాన్ని అమలు జరుపుతూవచ్చి 64 సంగమంలో పార్టీలో వీరికల అనంతరం మార్క్సిస్టుపార్టీలో, కలినితిరిగి ఉగ్రవాదుల వైపుకు పోయిన రివితాలూకా అవనిగడ్డశాఖకార్యదర్శిగా ఎనిచేసినశ్రీకొత్త ఎలి బసవయ్య ఉగ్రవాది పార్టీకి రాజీనామా యిస్తూ ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో-46 లో కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా చేరాను. 64 లో పార్టీ చీలేవరకు పార్టీ ఎడల అదనంగా విశ్వాసంతో ఎనిచేశాను, 64 లో పార్టీ చీలిన తర్వాత మార్క్సిస్టుపార్టీలో చేరాను. యిటీవల మార్క్సిస్టుపార్టీలో చీలికలువచ్చి ఉగ్రవాదుల్లో చేరాను. తిరిగి చీలిక వచ్చినప్పటి నుండి ఆ పార్టీలో సాధారణ పార్టీసభ్యుల అభిప్రాయాలకు గౌరవంయివ్వక, నిరంకుశ ధోరణి ఏర్పడింది. వారిమన్న అనేక అభిప్రాయాలకు కట్టుబడి పని చేయలేక ఆ పార్టీ అవనిగడ్డశాఖ కార్యదర్శి ఎదబిక, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిస్తున్నాను.

పోటీసంఘానికి ప్రోత్సాహం

ఖమ్మంజిల్లా వైద్యోద్యోగుల సంఘం నిరసన

ఖమ్మం, నవంబరు 22

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మంజిల్లా బ్రాంచి సమావేశం యీ నెల 17 తేదీన జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. మహబూబ్ అధ్యక్షతన జరిగింది. సిబ్బంది స్థితిగతులపైన, ఇతర కార్మికుల యిబ్బందులపైన అవి సాధించే విధానంపైన ప్రదేశ్ సంఘ కార్యదర్శులు శ్రీయుతులు జి. రామచంద్రన్, కె.పిచ్చయ్య రిపోర్టు యిచ్చారు.

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ మోహన్ రావు స్థానిక సమస్యలపైన రిపోర్టుయిస్తూ సిబ్బందికి కలుగుతున్న ఇబ్బందులను వివరించారు.

అస్పత్రి సిబ్బందికి కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అధికారులు కావిస్తున్న డాప్యాన్నిగూర్చి విమర్శిస్తూ సమస్యలను పరిష్కరించడానికి బదులుగా ఖమ్మంలో పోటీసంఘాన్ని ప్రోత్సహిస్తూ కార్మికులలో చిచ్చు కలిగించ చూస్తున్న అధికారుల దర్యాప్తు గర్హిస్తూ ఇలాంటికార్మిక ఐక్యతా విచ్ఛిన్నాన్ని అనుమతి సిబ్బంది యావత్తూ ఎదిరిస్తూ యూనియన్‌ను బలిష్టపరచం గావించుకొని ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకొనుటకు ముందుకు రావాలని జిల్లాలోవున్న అన్ని తరగతుల వైద్య ఉద్యోగులను విజ్ఞప్తి గావించారు.

నవేలియం (గోవా)లో సిండికేట్ బ్యాంకు 250 వ బ్రాంచి యీ నెల 21 వ తేదీప్రారంభింప బడుతుంది.

రాజోలు తాలూకా కమ్యూనిస్టు శాఖా సమావేశాలు

రాజోలు, నవంబరు 22

తూర్పుగోదావరి జిల్లా రాజోలు తాలూకా అంతర్వేదిపాలెం గ్రామ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ ఈ నెల 12 న శ్రీ కాశన చిన అప్పారావు అధ్యక్షతన జరిగింది. జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. దేవదానం రాజకీయ రిపోర్టు యిచ్చారు. పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ సత్వరంపూర్తి కావాలని, వ్యవసాయ కార్మికుల హెచ్చు కూలిరేటు సాధనకై వెంటనే పూనుకోవాలని నిర్ణయాలు తీసికొన్నారు

జగ్గన్నపేటలో

జగ్గన్నపేటలో ఈ నెల 14 న కమ్యూనిస్టు పార్టీ జనరల్‌బాడీ సమావేశం శ్రీ ఉరింక గంగరాజు అధ్యక్షతన జరిగింది. జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. దేవదానం రాజకీయ రిపోర్టు యిచ్చారు పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ. వ్యవసాయ కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ నాయకుడు శ్రీ భూపతి వెంకటనర్సయ్య. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘార్యక్షుడు శ్రీ నీతిపూడి గణపతిరావులు ప్రసంగించారు.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం వాయిదా

విజయవాడ, నవంబరు 22

విజయవాడలో నవంబరు 23 24 తేదీలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం వాయిదా పడింది. మరల సమావేశం ఎప్పుడు జరిగేది వివరాలు తర్వాత ప్రకటింపబడతాయి.

రాష్ట్ర ఇన్స్కూస్ మహాసభకు సన్నాహాలు

రాజమండ్రిలో ఆహ్వానసంఘం ఏర్పాటు

రాజమండ్రి, నవంబరు 22

భారత సోవియట్ సాంస్కృతికసంఘం ఆంధ్రప్రాంచి 6 వ వార్షిక మహాసభలు రాజమండ్రిలో నవంబరు 30, డిశంబరు 1 తేదీలలో జరపడానికిగాను స్థానిక సన్నాహక కమిటీ ఆధ్వర్యాన ఇటీవల లలితా లాడ్జిలో మహాసభల ఆహ్వానసంఘ కార్యవర్గమును ఎన్నుకొనుటకుగాను సమావేశం జరిగింది. పట్టణంలోని వివిధ వర్గాలకి చెందిన పలువురు ప్రముఖులు సమావేశానికి విచ్చేశారు.

రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ కొల్లి రామకోటీశ్వరరావు మహాసభలకు దేశంలోని పలువురు ప్రముఖులను ఆహ్వానించామని, అందులో రాజకీయవాదులు, కళాకారులు తదితర ప్రముఖులు వున్నారని, రచయితల సదస్సు ఏర్పాటు చేయబడుతుందనీ, ఈ ఉద్యమానికి సంబంధించిన రచయన్ ప్రముఖులను, రచయన్ కళాకారులు కూడా రాగలరని, మహాసభల సందర్భంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు వుంటాయని రాజమండ్రి ప్రజలు సభలను జయప్రదం చేయాలని అన్నారు.

అనంతరం ఆహ్వానసంఘంకార్యవర్గానికి అధ్యక్షులుగా యునివర్సిటీ వైస్‌చాన్సలర్ శ్రీ పోతుల వీరభద్రరావు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కల్నల్ డి.ఎస్ రాజ క్రొవ్విడి లింగరాజు, తోలేటి కనకరాజు, జూపూడి వెంకటేశ్వరరావు బత్తుల మల్లికార్జునరావు ఎ. సి. వై. రెడ్డిగారలు, కార్యదర్శులుగా శ్రీయుతులు రచయిత శ్రీరాములు, దూరిసెట్టి నాగేశ్వరరావు, మహీధర జగన్మోహనరావు. వరదా బ్రహ్మానందం, సద్బారావు చెల్లారావు పోతురాజు సూర్యనారాయణమూర్తి, సాధనాల నరసింహమూర్తి, శ్రీమతి అడ్డేపల్లి విజేత సుందరదేవి, శ్రీమతి తంగిరాల సత్యలక్ష్మీదేవి, కోశాధికారిగా శ్రీ నారిన కేదారేశ్వరయుగారలను ఎన్నుకొన్నారు.

ఈ సందర్భంలో వుత్తర ప్రత్యుత్తరాలు శ్రీ రవణం శ్రీరాములు, ఆహ్వానసంఘం కార్యదర్శి, లలితా లాడ్జి రాజమండ్రి - 1 తో జరపాలి.

పోరుమామిళ్ళ ఇన్స్కూస్ సమావేశం

ఇండో-సోవియట్ సాంస్కృతిక సంఘం పోరుమామిళ్ళ బ్రాంచి కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగింది.

ఇన్స్కూస్ రాష్ట్రశాఖ నుండి వచ్చిన సర్క్యులర్‌ను చదివి చర్చించడం జరిగింది.

రాజమండ్రిలో జరుగు ఇన్స్కూస్ రాష్ట్ర మహాసభకు 8గురిని ప్రతినిధులుగానూ, ఇద్దరిని ఆహ్వానితులుగా పంపుటకు తీర్మానించినారు

తూర్పుగోదావరిజిల్లా చేనేత సదస్సు తేదీల మార్పు: డిసెంబరు 7, 8 తేదీలలో జరుపనిర్ణయం

అదిదాపుపేట, నవంబరు 22

తూర్పుగోదావరి జిల్లా, చేనేత సదస్సును పిఠాపురం తాలూకా (ఉప్పాడ) కొత్తపల్లి గ్రామంలో నవంబరు 27, 28 తేదీలలో జరుగుతుందని లోగడ ప్రకటించ బడింది. అయితే, రాష్ట్ర చేనేత నాయకులకు సదరు తేదీలలో అనివార్యమైన ఇతర కార్యక్రమాలు ఉన్నందున, జిల్లాచేనేత సదస్సును అదే గ్రామంలో, డిశంబరు 7, 8 తేదీలలో జరుపుటకు నిర్ణయించడమైనది కాబట్టి సదస్సు కార్యకర్తలు, ప్రతినిధులు, ఈ తేదీల మార్పును గమనించవలసినదిగా కార్యదర్శి శ్రీ అల్లక తాతాచార్యులు ప్రకటించారు.

తెలుగు

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ

ప్రాచ్య భాషా పట్టభద్రుల పట్ల నిర్లక్ష్యం

అయ్యా,

మాతృ భాషలలో విద్యాభ్యాసం జరగాలని అనేకులు భావిస్తున్న రోజులివి. జాతీయభావం గల ప్రతిపౌరుడు నేడు ప్రాంతీయభాషల్లోనే పరిపాలన కార్యకలాపాలు నిర్వర్తింపబడాలని కోరుచున్నారు. ఇట్టిసందర్భములో సెకండరీ విద్య పూర్తి అయిన తర్వాత ప్రాచ్య కళాశాలల్లోచేరి, నాలుగు సంవత్సరముల కాలము మాతృ భాషాధ్యయనంచేసి, అందులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు "కాన్వొకేషన్" లో ప్రవేశం కల్పించకుండుట — (ఒకనాడున్న ఆ ప్రవేశమును బుద్ధిపూర్వకముగా తొలగించియున్నారు) శోచనీయం.

పైటిల్ కోర్సుల విద్యార్థులు అర్హయన కాలంలోకానీ, పార్శ్వవిషయంలో కానీ, పట్టభద్రుల నియోజకవర్గమునకు ఓటుచేయుహక్కుకానీ, బి. ఏ. మొదలైన డిగ్రీ కోర్సుల విద్యార్థులతో సమానమైన ప్రతిపత్తిని పొందియున్నారు. ఇక వీరికోసమున్న లోపము కళాశాల స్థాయిలో ఆంగ్లము నభ్యసించకుండుట ఒకటి మాత్రమే! ఈ ఒక్క కారణాన్ని పురస్కరించుకొని సంస్కృతాది దేశభాషల సభ్యులించిన "శిరోమణి", "విద్వాన్", పైటిల్ హోల్డర్లకు స్నాతకోత్సవములో ప్రవేశమును నిరాకరించుట - యూనివర్సిటీఅధికారుల మాతృభాష యెడల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నది.

ఈ విషయమై గత సంవత్సరమే శ్రీవెంకటేశ్వరయూనివర్సిటీ ప్రాంతములోని నాలుగు ప్రాచ్య కళాశాలల విద్యార్థులు యూనివర్సిటీ వారికి తెలుపుకొని యున్నారు. ఇందుకొరకై గత సంవత్సరము తిరుపతి ప్రాచ్య కళాశాల విద్యార్థులు సమ్మెద్వారా తీవ్రమైన అసమ్మతిని వెలిబుచ్చియున్నారు. అందుపై యూనివర్సిటీవారు ప్రభుత్వంతో ఈవిషయం సంప్రదిస్తున్నామని తరువాత నిర్ణయమును తెలియ జేయువరకు తెలియ పరచియున్నారు. కాని, యింతవరకు య

లోక్‌సభ అరగంటు సేపు వాయిదా

సభాహక్కులకు భంగంకల్గించిందని ప్రభుత్వంపై ప్రతిపక్ష సభ్యుల ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ నవంబరు 21

మద్రాసు పేరును తమిళ్‌నాడ్‌గా మార్చే బిల్లును ప్రవేశపెట్టేసమయంలో నేడు హోంశాఖ మంత్రి లేనందున లోక్‌సభ అరగంటపాటు వాయిదా పడింది.

1962 నుండీ తాను సభ్యునిగా వుంటున్నానని ఇటువంటి ఘటన ఎన్నడూ జరగలేదనీ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు.

బిల్లును ప్రవేశ పెట్టేందుకు హోంశాఖకు సంబంధించిన వారు ఎవరూలేనందునసభను డిప్యూటీ స్పీకర్ శ్రీ భాగీర్థీ అరగంట సేపు వాయిదా వేశారు.

సభలోవున్న న్యాయశాఖ డిప్యూటీ మంత్రిచే బిల్లును ప్రవేశపెట్టించాలని మద్రాసు పార్లమెంటు సభ్యులుచేసిన సూచనను డిప్యూటీ స్పీకర్ తిరస్కరించారు.

'మీరు అనుమతించిన పక్షంలో మేము బిల్లును ప్రవేశపెడతాం. నేడు మేము మద్రాసు సాలకులమైనప్పటికీ కొన్ని క్షణాలపాటు భారతీయులం కలసి పనిచేయండి' అని డి యం కె సభ్యుడు శ్రీ వి. కృష్ణమూర్తి అన్నారు.

మిగతా బిల్లులపై చర్చ జరిపేందుకు డి. యం కె. సభ్యులు అమోదించనందువల్ల సభ సాయంత్రానికి వాయిదా పడింది. హోం మంత్రికి కబురు పంపారు.

తిరిగి సమావేశం ప్రారంభం కాగానే సభా కార్యక్రమాలపై ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యవైఖరిని ప్రతిపక్ష సభ్యులు విమర్శించ ప్రారంభించారు. సభాహక్కులకు భంగకరంగా ప్రభుత్వం ప్రవర్తించిందనీ అందుకు ప్రధాని క్షమాపణ చెప్పుకోవాలనీ, క్షమాపణ చెప్పుకున్నా పరిస్థితి భంగం ప్రభుత్వం చేయకుండా ప్రవర్తించిందనీ ప్రతిపక్షసభ్యులు విమర్శించారు

పిల్లులు చెల్లించేవారికబ్బు సభ వాయిదా పడిన కారణంగా వ్యర్థ అయిపోయిందని శ్రీ డి. కె కుంజే అన్నారు

సరియైన సమయంలో మంత్రి సభలో లేనందువల్ల అది సభాహక్కుల భంగం క్రిందికి వస్తుందని పార్లమెంటరీ వ్యవహారాలపై శ్రీయుతులు ఎం ఎస్. కౌల్, ఎస్. ఎల్. షకీర్ లనిన అంశాలను ఎస్. ఎస్. పి సభ్యులు శ్రీ భార్గవ ప్రస్తావించారు.

ప్రతిపక్షాల న్యాయరీతిలోనుండి ఒకవ్యక్తి అరచి సభా కార్యక్రమానికి భంగం కల్గించినందుకు నాలుగురోజులు జైలుశిక్ష విధించారు. బాధ్యతయుతమైన స్థానంలోవున్న వ్యక్తిమూలంగా సభకు అంతరాయం కలగడం అంతకన్నా సిద్ధ నేరంకాదా? అని శ్రీ ఫెర్నాండెజ్ సూటిగా ప్రశ్నించారు.

సభా హక్కులకు భంగం కల్గించినందుకు శ్రీ ఫెర్నాండెజ్ నోటీసు ఇచ్చారని దానిపై సరియైన నిర్ణయం యిచ్చడం ప్రస్తుతం తనకు సాధ్యపడదని డిప్యూటీ స్పీకర్ తెలిపారు.

బిల్లు ప్రతిపాదన

మద్రాసురాష్ట్రం పేరును మార్చుతూ హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. సి. శుక్లా ప్రవేశపెట్టిన బిల్లును నేడు లోక్‌సభ క్షుణ్ణంగా పరిశీలించింది

బిల్లును సి. ఎస్. పి. సభ్యుడు తెలిపిన అభ్యంతరాన్ని స్పీకరు రూలింగుద్వారాతోసిపుచ్చారు.

బిల్లుపై చర్చల్లో పాల్గొంటూ డి ఎం.కె. సభ్యుడు శ్రీ మారపి బిల్లును తెచ్చిన కేంద్రాన్ని అభినందిస్తూ "తమిళుల చిరకాల వాంఛ ఫలించిందని"అన్నారు

మద్రాసు రాష్ట్రంపేరు మార్పును వ్యతిరేకించిన తమిళనాడ్ కాంగ్రెసు వైఖరిని విమర్శిస్తూ ఆయన తమ పేరులోనే "తమిళనాడ" అని వున్నదన్న విషయాన్ని గుర్తు చేశారు.

మునిసిపల్ సిబ్బంది నిరశన విరమణ

గుంటూరు, నవంబరు 21

నిన్న ఉదయం నుండి ఇక్కడి మునిసిపల్ ఆఫీసు ముందు నిరాహార దీక్షప్రారంభించిన మునిసిపల్ కార్మికులు నేటి సాయంత్రం దీక్షవిరమించారు.

కార్మికుల కోర్కెలను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా అమోదించినందువల్ల దీక్ష విరమించబడింది

కార్మికుల కనీసవేతన కమిటి నిసేదికను వెంటనే ఎక్కడంచాలని ప్రభుత్వానికి రాస్తామని, పట్టణ జనాభా పెరుగుదలదృష్ట్యా అదనపు సిబ్బందిని నియమించేందుకు అనుమతి లు వ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమితి తరఫున రాయబార కమిటీని పంపుతామని చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య. శ్రీయుతులు కనపర్తి నాగయ్య మన్నవగిరిదరరావు, కొనక్కాయల అంకమ్మ కార్మికులకు తెలిపారు.

మిగిలిన కోర్కెలను అంగీకరిస్తున్నామనీ వాటిని సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని, వారు అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ తమ కోర్కెలను అమోదించినందుకు యూనియన్ కార్యదర్శి శ్రీ వి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

రు. 1 కోటి ఖర్చుతో లక్షదీవి రేవుల అభివృద్ధి పథకం

న్యూఢిల్లి. నవంబరు 21

ఒక కోటి రూపాయల ఖర్చుతో లక్షదీవి, అమినిదీవి రేవుల అభివృద్ధి పథకాన్ని కేంద్రం అమోదించింది.

శ్రీ భావన్ అధ్యక్షతన సమావేశమైన కేంద్రపాలిత ప్రాంతాల సలహా కమిటీలో ఈ విషయం వెల్లడి చేయబడింది.

భుట్టో అరెస్టుకు నిరసన ప్రదర్శనలు

దేశ వ్యాప్తంగా జరపాలని పాక్ ప్రతిపక్షాల పిలుపు

రావల్పిండి నవంబరు 21

పశ్చిమ పాకిస్తాన్‌లోని అయిదు ప్రతిపక్షాల సమాఖ్య నవంబరు 25 వ తేదీన రాష్ట్ర వ్యాపిత నిరసనదినం జరపవలసిందిగా ప్రజలకు పిలుపు యిచ్చింది.

పాక్ మాజీవిదేశాంగ మంత్రి భుట్టో, జాతీయ అవామా లీగ్ అధ్యక్షుడు అబ్దుల్ వలీఖాన్, అరెస్టులకు నిరసనగా వివిధ పాక్ పట్నాల్లో ప్రదర్శనలు జరపాలని సమాఖ్య కోరింది.

పాకిస్తాన్ ప్రజాతంత్ర ఉద్యమంలో యీ అయిదు పార్టీలూ ఒక భాగమని తెలుస్తోంది.

150 రిగ్గుల సేకరణ

రాష్ట్ర వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్‌చే

హైద్రాబాదు, నవంబరు 21

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్ 150 రిగ్గులు, డ్రిల్లింగ్‌యంత్రాలను సమకూర్చుకున్నది

ఇందులోని కొన్ని రిగ్గులు, డ్రిల్లింగ్ యంత్రాలు యిప్పటికే పని చేస్తున్నాయి.

రుమేనియా నుండి 500 ట్రాక్టర్లను కొనేందుకు కార్పొరేషన్ ఆలోచిస్తున్నది.

500 పడకలతో సంచార కుటుంబ నియంత్రణ శిబిరం

హైదరాబాద్, నవంబరు 21

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన తరువాత 500 పడకలగల సంచార కుటుంబ నియంత్రణ శిబిరం ఏర్పాటు చేయబడుతుందని, నేడు ఇక్కడ కుటుంబనియంత్రణశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ డి. రామవేంద్ర రావు యు. ఎన్. ఐ. తో చెప్పారు.

ఈ సంచార శిబిరాన్ని అయిదు భాగాలుగా విభజిస్తామనీ, ఇది రాష్ట్రంలోని ముఖ్య కేంద్రాల్లో వుండి అవసరమైన లోతట్టు ప్రాంతాలకు తరలించబడుతాయని ఆయన అన్నారు.

ఈ పథకానికి రు. 7 లక్షలు ఖర్చు అవుతుంది.

సెడ్యూల్డు కులాల సంక్షేమానికి పార్లమెంటరీ కమిటీ

రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లి, నవంబరు 21

షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తరగతుల సంక్షేమానికి పార్లమెంటరీకమిటీని ఏర్పాటు చేయాలని న్యాయశాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్ ప్రతిపాదించిన తీర్మానంపై నేడు రాజ్యసభ అసమగ్రంగా చర్చించింది.

చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

ఈ ప్రతిపాదనను లోక్‌సభ యిదివరకే ఆమోదించిందని మంత్రి తెలిపారు.

ఆమురికి పీటల నిర్మూలన పేరుతో ఢిల్లీ ప్రభుత్వం హరిజనుల గుడిసెలను తొలగించకుండా కేంద్రం ఆదేశించాలని రిపబ్లికన్ సభ్యుడు శ్రీ గయక్వాడ్ అన్నారు.

దేశంలోని వివిధప్రాంతాల్లో హరిజనులను కొట్టడం, చంపడం, దేవాలయాల్లోకి రాకుండా అంక్షలు విధించడం జరుగుతున్న తీరుపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మోహన్‌ధారియా విచారాన్ని వ్యక్తంచేశారు.

బిల్లు ప్రతిపాదన

మద్రాసురాష్ట్రం పేరును మార్చుతూ హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. సి. శుక్లా ప్రవేశపెట్టిన బిల్లును నేడు లోక్‌సభ క్షుణ్ణంగా పరిశీలించింది

బిల్లును సి. ఎస్. పి. సభ్యుడు తెలిపిన అభ్యంతరాన్ని స్పీకరు రూలింగుద్వారాతోసిపుచ్చారు.

బిల్లుపై చర్చల్లో పాల్గొంటూ డి ఎం.కె. సభ్యుడు శ్రీ మారపి బిల్లును తెచ్చిన కేంద్రాన్ని అభినందిస్తూ "తమిళుల చిరకాల వాంఛ ఫలించిందని"అన్నారు

మద్రాసు రాష్ట్రంపేరు మార్పును వ్యతిరేకించిన తమిళనాడ్ కాంగ్రెసు వైఖరిని విమర్శిస్తూ ఆయన తమ పేరులోనే "తమిళనాడ" అని వున్నదన్న విషయాన్ని గుర్తు చేశారు.

వీరవాసరం సహకార సంఘం

రద్దు విషయమై షోకాజ్ నోటీసు

భీమవరం, నవంబరు 20

భీమవరం తాలూకా వీరవాసరం గ్రామములో వి. సత్యనారాయణమూర్తి విశాల సహకార సంఘ పాలకవర్గమును ఎందుకు రద్దుచేయరాదో తెలుపమని కలెక్టరు షోకాజ్ నోటీసును 19 వ తేదీన జారీచేశారు. ఈ సంఘాధ్యక్షులు శ్రీ పద్దాల శ్రీరంగనాయకులు అవినీతి పర్యవసానంగా సంఘానికి నష్టమయ్యిందు. 1,10,900 లు నష్టంవచ్చినట్లు తెలుస్తోంది

ఈయన సంఘాధ్యక్షుడు. స్టేషనరీ సామాను పేరుతో రు. 4 వేలు స్వాహాచేసినారని తెలుస్తోంది. విచారణలో స్టేషనరీ ఏమీ కొనలేదట్లు వెల్లడైంది

సంఘాధ్యక్షుడికి 8 నెలల నుండి జీతాలు లేవు

(వి. వి.)

దుర్గాభవన్‌లో చోరీ

సికింద్రాబాద్ నవంబరు 21

ఇక్కడి మ్యూనిసిపల్ ఈ నెల 18 వ తేదీ రాత్రి జరిగిన చోరీ సూరంగా 5 చేల గడియారాలు రు. 100 విలువ చేయు పోయినట్లు పోలీసులకు తెలియజేసింది.

దొంగ ఆచూకీ తెలుసునేందుకు ఖరీదులను తీసుకువచ్చినవారి చేతివ్రేళ్లు కాలి ముద్రలు ఏమీ అభ్యంతరకరమైనవి అని మ్యూనిసిపల్ దొంగ ఆచూకీ కొరకు పోలీసులు గాలిస్తున్నారు.

వియత్కాంగ్‌చే నాలుగు అమెరికా విమానాలకూల్చివేత

దానాంగ్‌పైనా, మరో ఐదు రాష్ట్రాల్లో శీతాకాలం దాడులు ప్రారంభం

సైగాన్, నవంబరు 21

వియత్కాంగ్ పిరంగి దళాలు మూడు అమెరికా విమానాలను కూల్చివేశాయనీ, రెండు అమెరికా ప్రధాన సైనిక కేంద్రాలపై బాంబులు కురిపించాయనీ, రెండు విమాన స్థావరాలు నాలుగు పట్టణాలపై దాడి చేశాయని నేడు ఇక్కడ అమెరికా సైనికాధికారి చెప్పారు నిన్న ఒక హెలికాప్టరును కూల్చివేయగా 6 గురు చనిపోయారు

ఈ దాడిలో విమానంలోని 8 మంది చనిపోయారనీ మరో 12 మంది గాయాలు తగిలాయనీ ఆ అధికారి తెలిపారు.

గతవారంలో తాము 1833 వియత్కాంగులను హతమార్చామనీ తమ పక్షంవారు 127 అమెరికన్ సైనికులు, 128 మంది దక్షిణ వియత్నాం సైనికులు చనిపోయారని ఆయన తెలిపారు.

దక్షిణ వియత్నాంలో రెండవ పెద్ద పట్టణమైన దానాంగ్‌పై ఈ దాడులు అధికంగా కేంద్రీకరించబడ్డాయనీ వియత్కాంగ్ శీతాకాలం దాడులు ఉత్తరదిశగా వున్న ఐదు రాష్ట్రాల్లో తీవ్రం చేయబడ్డాయని ఆ అధికారి కథనం.

మూడువిమానాలను దానాంగ్ సమీపంలో కూల్చివేశామనీ ఓడలపై వ్రాలే హెలికాప్టరును నిన్న దానాంగ్‌కు 22 కిలోమీటర్ల నైరుతిదిశలో కూల్చివేసినందువల్ల 6 గురు చనిపోయారనీ, 12 మంది గాయపడ్డారనీ ఆయన చెప్పారు.

బి. కె. డి. కార్యదర్శి రాజీనామా

న్యూఢిల్లి, నవంబరు 21

భారతీయ క్రాంతిదళ్ కార్యదర్శిపదవికి శ్రీ ఎ. గోపాలశాస్త్రి నేడు రాజీనామాచేశారు.

దాని ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. 1967లో ఈయన కాంగ్రెసుకు రాజీనామాచేసి బి. కె డి లో చేరారు.

జోర్డాన్ ఇజ్రాయిల్ దళాల మధ్య కాల్పులు

అమ్మాన్, నవంబరు 21

ఉత్తర జోర్డాన్ లోయలో తిరిగి ఇజ్రాయిల్-జోర్డాన్‌ల మధ్య నేడు కాల్పులు జరిగాయి.

90 నిమిషాలపాటు జరిగిన కాల్పులలో మరతుపాకులు, భారీ ఫిరంగులు, టాంకులు ఉపయోగించారు.

ఇజ్రాయిల్ దళాలు రాకెట్లతో మరతుపాకులతో దాడిచేశాయని జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

జోర్డాన్‌కు యెలాంటి నష్టాలు సంభవించిన లేదు.

సోమాలియాలో భారతరాయబారి

న్యూఢిల్లీ నవంబరు 21

ప్రస్తుతం ట్రినిడాడ్, టుబాగోలో భారత హైకమిషనర్‌గా పని చేస్తున్న శ్రీమునిలాల్ డాక్టర్ సుమల్ సిన్హాస్థానంలో సోమాలియాకు భారత రాయబారిగా నియమించబడ్డారు.

వచ్చే ఫిబ్రవరిలో శ్రీ మునిలాల్ తన కొత్త పదవిలో ప్రవేశిస్తారని తెలుస్తోంది.

నాటో కూటమి విమాన విన్యాసాలు

నేపుల్స్ (ఇటలీ), నవంబరు 21

మధ్యధరా సముద్రంలో సోవియట్ నౌకాబలం పెంచుకున్నదంటూ, తామునూడా తమ సైన్యాలను సన్నద్ధం చేయాలంటూ ఏర్పాటు చేసిన పథకం క్రింద నాటోకూటమి దేశాలు తమ విమానాల చేత విన్యాసాలు జరిపించడం ప్రారంభించాయి

ఈ విన్యాసాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవానికి నాటో కూటమి దేశాల సైనిక కమాండర్లు, నాటో ప్రధాన కార్యదర్శి మాన్‌లియోప్రోనియో (ఇటలీ) హాజరయ్యారు

మధ్యధరాసముద్రంలోని వైమానిక పథాలను అధికారిగా ఆడ్మిరల్ ఎడ్వర్డ్ బోలాను నియమించారు

నేటి విన్యాసంలో అమెరికా నైట్ఫ్యూస్ బ్రిటిష్ షాక్ లెట్స్ ఇటలీ యస్.-౧౧౫, యస్. యస్. హెచ్.-౩౪ హెలికాప్టర్లు పాల్గొన్నాయి

సోమాలియాలో భారతరాయబారి

న్యూఢిల్లీ నవంబరు 21

ప్రస్తుతం ట్రినిడాడ్, టుబాగోలో భారత హైకమిషనర్‌గా పని చేస్తున్న శ్రీమునిలాల్ డాక్టర్ సుమల్ సిన్హాస్థానంలో సోమాలియాకు భారత రాయబారిగా నియమించబడ్డారు.

వచ్చే ఫిబ్రవరిలో శ్రీ మునిలాల్ తన కొత్త పదవిలో ప్రవేశిస్తారని తెలుస్తోంది.

కలకత్తా విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

రెండవరోజుకూడా మెక్‌నమారా వ్యతిరేక ప్రదర్శనల కొనసాగింపు

కలకత్తా, నవంబరు 21

కలకత్తా విద్యార్థులు దాదాపు యావన్మందీ వియత్నాంలో అమెరికా ఘాతుకాలకు బాధ్యుడైన రాబర్టు మెక్‌నమారా పర్యటనకు ప్రతి కూలంగా రెండవ రోజున కూడా ప్రదర్శనలనుకొనసాగించారు. పాఠశాలలకు హాజరుకాకుండా సమ్మె చేశారు.

ఈరోజును సామ్రాజ్యవాద వ్యతిరేకదినంగా జరపమని అయిదు కేంద్ర విద్యార్థి సంస్థలిచ్చిన పిలుపు నందుకొని విద్యార్థులు యీ ప్రదర్శనలు చేశారు

విద్యార్థులు కలకత్తా విశ్వ విద్యాలయావణలో సమావేశమై నిన్నటి రోజున విద్యార్థులపై పోలీసులు జరిపిన అత్యాచారాలూ తమ అమెరికన్ యజమాని మెక్‌నమారాకు అనుకూలంగా యీ అత్యాచారాలకు అనుజ్ఞ యిచ్చిన గవర్నరు ధర్మవీర నిరంకుశత్వాన్ని తీవ్రంగా ఖండించారు.

నిన్న అరెస్టు చెయ్యబడినవారి నందరినీ విడుదల చెయ్యాలనీ, మెక్నమారా కలకత్తాను విడిచిపెట్టి పోవాలనీ విద్యార్థులు డిమాండ్ చేశారు.

అటుతర్వాత నల్లజండాలతో విద్యార్థులు ఊరేగింపుగా వెళ్ళి, అమెరికా సమాచార కేంద్రం ముందు మెక్నమారా దిష్టిబొమ్మను తగులబెట్టారు.

పశ్చిమబెంగాల్ ఉపాధ్యాయసంఘం సమావేశమై పోలీసు ఘాతుకాల ఫలితంగా పరిస్థితులు మరింత విషమించే ప్రమాదముందనీ హెచ్చరిస్తూ, అనుజ్ఞలేనిదే కలకత్తా విశ్వ విద్యాలయావరణలో ప్రవేశించి విద్యార్థులపై జరిపిన దారుణ దమనకాండను తీవ్రంగా నిరసించారు.

కలకత్తా విశ్వవిద్యాలయ ఆవరణలో పోలీసులు జరుపుతున్న ఘాతుకాలను అవు చేయవలసిందని కోరుతూ కేంద్ర విద్యా మంత్రి శ్రీ త్రిగుణసేన్‌కు విద్యార్థులు టెలిగ్రాంలు పంపారు.

బాష్పవాయు ప్రయోగం

ఇదిలా ఉండగా, మధ్య కలకత్తాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజాప్రదర్శనలపై పోలీసులు 17 మార్లు బాష్పవాయు ప్రయోగం చేశారు.

చౌరంగీ ప్రాంతంలో ఒక ట్రామ్ కారునూ, ఒక ఆర్ టి. సి బస్సునూ రాజ్‌భవన్ ఎదుట ప్రదర్శకులు తగులబెట్టారు ఇన్సులా రాకపోకలు కొన్ని ప్రాంతాల్లో మటుకే కొనసాగుతున్నాయి ట్రామ్ లు పూర్తిగా నిలిపివేయబడ్డాయి

ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు దక్షిణ మండికి పైగా గాయపడినట్లూ పోలీసువర్గాలు తెలియజేశాయి.

కలకత్తాలో పోలీసుల దుశ్చర్యలు

ఐక్య సంఘటన ఖండన

కలకత్తా, నవంబరు 22

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు మెక్‌నమారా సందర్శనలోవున్న సందర్భంగా జరిగిన నిరసన ప్రదర్శనలపై పోలీసులు జరిపిన దమనకాండలను పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన కన్వీనర్ శ్రీ సుధీర్‌కుమార్ నిన్న ఒక ప్రకటనలో ఖండించారు.

ఈ సందర్భంగా అరెస్టుచేసిన వారినందరినీ బేషరతుగా తక్షణం విడుదల చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

సోవియట్ భారత్ లమధ్య నౌకాఒప్పందం

మాస్కో, నవంబరు 21

సోవియట్-భారత దేశాలమధ్య నేడిక్కడ కొత్తగా జరిగిన నౌకా ఒప్పందం ఫలితంగా రెండుదేశాలమధ్య ఓడల రవాణా మరింతగా పెరుగుతుందని భారత రవాణా, నౌకాశ్రయ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ నేడిక్కడ చెప్పారు

ఒడెస్సాలో జరిగిన యీ ఒప్పందపత్రంపై భారతదేశం తరఫున శ్రీ భక్తదర్శన్, సోవియట్ యూనియన్ తరఫున నౌకా రవాణా మంత్రి వి. ఎస్. తికనోవ్ సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంపట్లయిరువైపులా సంతోషం వ్యక్తంచేశాయని శ్రీ భక్తదర్శన్ అన్నారు

6000 సోవియట్ ట్రాక్టర్ల దిగుమతికి అనుమతి

న్యూఢిల్లీ, నవంబరు 21

సోవియట్‌నుండి ట్రాక్టర్ల దిగుమతిలో ఏర్పడ్డ ప్రతిష్టంభన కొత్త ఏర్పాట్లద్వారా తొలగించబడింది

దిగుమతికి లైసెన్సు పొందిన 6000 సోవియట్ ట్రాక్టర్లు వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్లద్వారా పంపబడుతాయి

ప్రైవేటు కంపెనీలు ఈ ట్రాక్టర్ల సరఫరా డ్లు మార్కెటు చేస్తున్నాయనే లోపంతో భారత ప్రభుత్వం యీ పరిస్థితి నిలుపుదల చేసింది.

స్త్రీ సమస్యలతో బ్రహ్మచారికి ఏమి సంబంధం?

హైదరాబాదు, నవంబరు 21

శ్రీ శంకరాచార్య లేదా బోధ ఎవరైనాగానీ బ్రహ్మచారులైనందువల్ల కుటుంబ నియంత్రణ వ్యతిరేక ప్రచారం చేసేందుకుగానీ, స్త్రీలను గురించి మాట్లాడేందుకుగానీ లేదా కుటుంబ నియంత్రణ శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కపూర్ ప్రకటన అన్నారు

కుటుంబనియంత్రణపై మాట్లాడుతున్నవారికి స్త్రీలవిషయం ఏమి తెలుసు? అని ఆయన అన్నారు

హిందూ దేవతలంతా కుటుంబ నియంత్రణను పాటించారనీ, దీని అతిక్రమించి పొందిన సంతానం కొరకు పుట్టినవారిగా పరిగణించిందని ఆయన అన్నారు.

ఇటలీ మంత్రి స్వదేశాగమనం

రోమ్, నవంబర్ 22

పరిదేశాల సమావేశంలో పాల్గొన్న ఇటలీ ఆర్థిక మంత్రి ఎమిలియో కొలంబో నేడు తిరిగి స్వదేశం వచ్చారు.

ఆయన అకస్మికంగా ఎందుకు తిరిగి వచ్చారో తెలియజేయలేదు.

చర్చల్లో పాల్గొనేందుకు సైగాన్ సమ్మతి?

ఐతే ఇందులో దురుద్దేశమున్నదని అభిజ్ఞుల భావన

పారిస్ నవంబరు 21

పారిస్ శాంతిచర్చలకు హాజరు కావడానికి ఉపాధ్యక్షుడు గుయెన్ కావో కీ నాయకత్వాన ప్రతినిధివర్గాన్ని పంపించడానికి దక్షిణ వియత్నాం అధ్యక్షుడు గుయెన్ వాన్ థియూ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు యిక్కడి వర్గాలు తెలియచేస్తున్నాయి

చర్చలను పిచ్చున్నం చేయడానికే యీ ప్రభుత్వం శాంతి చర్చలలో పాల్గొంటున్నట్లు గూఢచారులు తెలుపుతున్నారు

ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం విమోచనసంఘటనలో రాజీపడిపోతున్నదానిని తల్లడిల్లుబడుచేయడానికి, అయిదవుండే కంటే చర్చలలో పాల్గొంటేనే తమకు మంచిఅవకాశం వుంటుందని థియూ వ్యక్తపరిస్తున్నట్లు యీ వర్గాలు తెలియజేస్తున్నాయి

థియూతో బంకర్ చర్చలు

సైగాన్‌లో అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ నేడు థియూతో చర్చలు జరిపారు

బంకర్, దక్షిణవియత్నాం పారిస్ శాంతి చర్చల్లో పాల్గొనేందుకు సంబంధించిన వివరాలు తయారు చేస్తున్నట్లు తెలుస్తున్నదని యిక్కడి వర్గాలు తెలుపుతున్నాయి.

దక్షిణ వియత్నాం జాతీయ భద్రతా సమితి సమావేశం

సైగాన్‌లో కీలుబొమ్మ ప్రభుత్వ జాతీయ భద్రతా సమితి సమావేశం జరిగింది. ఈ సమితి మంత్రివర్గంలోనిదనే చిన్నసంఘం. ఇందులో ఉపాధ్యక్షుడు, ప్రధాని, విదేశీ రక్షణమంత్రులు, యితర అధికారులు వుంటారు.

కీలుబొమ్మ షరతులు

శాంతిచర్చల్లో పాల్గొనే విషయంలో కీలుబొమ్మ ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టినట్లు తెలుస్తున్నది. అమెరికా ప్రతినిధివర్గంలో దక్షిణ వియత్నాం ప్రతినిధులు పాల్గొంటే చర్చలలో ఒకవారి అమెరికా ప్రతినిధి మరోవారి దక్షిణ వియత్నాం ప్రతినిధి నాయకత్వం వహించాలని షరతు పెట్టినట్లు తెలుస్తున్నది.

భారత్, యుగోస్లావియాల సమష్టి ధ్యేయం సోషలిజమే

న్యూఢిల్లీ, నవంబరు 21

ఇటీవల యుగోస్లావియా ప్రతినిధి బృందం ఢిల్లీ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విందులో భారత్, యుగోస్లావియాల సమష్టి ధ్యేయం సోషలిజమేనని పేర్కొంటారు.

యుగోస్లావియా ప్రతినిధివర్గ నాయకుడు డా రాడోస్లావ్ గోస్ జకో మాట్లాడుతూ, భారత దేశ రాజకీయాలను భవాలను అమలుపరిచి, దానివల్ల తమ దేశం కూడా ప్రయోజనాన్ని పొందగల్గుతుందనీ, అప్పుడే తమ పర్యటన జయప్రదమైనట్లని ఆయన అన్నారు.

నెహ్రూ, టిటోల మధ్య ఏర్పడిన సోదర సహృద్భావమే భారత యుగోస్లావియాలను యింకా సన్నిహితంగా చేసిందనీ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకులు శ్రీ తిరుమలరావు, శ్రీ ఎస్. ఎన్ ఝా అన్నారు.

భారత దేశములో ఎక్కువగా ప్రజాదరణ పొందిన ఎలెక్ట్రిక్ & డీసెల్ పంపింగ్ సెట్

DIPCO



సింగిల్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ నెం. 852, బొంబాయి-1

రిఫ్రిజిరేటివేటు లేని ప్రాంతాలలో డిస్ట్రిబ్యూటర్లు కావలెను
తక్కాని కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినది.



తెలుగులో ఉత్తమ నవలలు

మిత్రులు హృదయం	ఇ. కజకేవిచ్	1_90
నెర్వోస	చేరఎనోవ	1_00
ఎయిలీన	అలెక్సేయ్ టోల్‌స్టాయ్	1_75
లీ - ఘాదేవి	వింగేట్ బర్ మాలాచార్	0_90
బ్రెస్ట్ దుర్గపేటలు	సెర్గేయ్ స్మిర్నోవ్	0_95
గొడ్డలాపకి గాధ	సల్‌వాన్ టూరా	0_75
మూర్ అని దళమూ	అర్కాడియై దారా	1_30
మక్ గెర్ - న్నదమ్ములు	..	1_50
మోర్ మాన్ కథలు	బోయిచాన్	1_30
[illegible]	[illegible]	1_70
పిళ్ళుమన్నేరు	ఇలోకోవ	6_00
ప్రేమజ్యోతి	అనువాదం : రెంటాల గోపాలకృష్ణ	1_00
ఇనవాగమరం	బోరిస్ పోలెవోయ్	1_75
పేదలబ్రతుకు	ఫైర్ కోస్టోవస్కీ	3_00
పేదసమాజం	దోస్తోయెవ్‌స్కీ	4_50
అపరిచిత	గలినా [illegible]	2_25

పోస్టేజి అదనం : ప్రతి నవలకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, పటమటలంకలు, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్: హైదరాబాద్.

ADMARK

గుజరాతీ దిన పత్రికలకు రు. 25 లక్షల కేంద్రం రుణం

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు, 21

లోక్‌సత్తా జనసత్తా పత్రికలకు 6 శాతం వడ్డీపై రు. 25 లక్షల రుణం ఇవ్వాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు రాజ్యసభలో కేంద్ర సమాచార మంత్రి కె కె. షా వెల్లడించారు ఆసందర్భంలో జరిగిన చర్చలో మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకుడు, శ్రీ భూపేష్‌గుప్త పత్రికా రంగంలో గుత్తాధిపత్యాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు

పత్రికా పరిశ్రమలో గుత్త యాజమాన్యాన్ని నిరోధించేందుకుగాను దీర్ఘకాల విధానాలను రూపొందించవలసి వుందని రేడియో సమాచారమంత్రి శ్రీ కె కె. షా చెప్పారు.

ఇటీవల గోయంకా కొనివేసి, తన గొలుసుపత్రికల్లో కలుపుకొనేందుకై ప్రయత్నించిన గుజరాతీ పత్రికలు 'జనసత్తా' లోక్‌సత్తాలను అవి తమ ఆర్థిక యిబ్బందులను అధిగమించి, నిలదొక్కుకునేందుకుగాను 6 శాతం వడ్డీపై రు. 25 లక్షల రుణం యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సహకారం శ్రీ షా వెల్లడించారు ఆ రెండు పత్రికలు ఒక ట్రస్టుగా ఏర్పడినవి. 15 వార్షిక వాయిదాల్లో దీనాన్ని చెల్లించటానికి అంగీకరించాయని మంత్రి చెప్పారు మొదటి వాయిదాను రెండు సంవత్సరాల తర్వాత చెల్లించవలసి వుంటుందని మంత్రి సవరించారు.

ప్రస్తుతం దేశంలో పత్రికా సంస్థలు తరలు కొద్దిమంది వ్యక్తులు చేతుల్లో వున్నమాట నిజమేనని మంత్రి అంగీకరిస్తూ, ప్రజాభిప్రాయంమీద అదుపును స్వేచ్ఛాయుత భావ ప్రచారంపై పడబడనీ ఈ గుత్త యాజమాన్యాలు తెచ్చిపెట్టే ప్రమాదముందనీ యీ ప్రమాదాన్ని అరికట్టడంలో ఛాంగానే ఈ చర్యలన్నీ ప్రభుత్వం యిచ్చి చేస్తే శ్రీ షా చెప్పారు.

పాత్రికేయ సంస్థలు యిచ్చిన సూచనలు ప్రభుత్వం పరిశీలిస్తుందని ప్రధాన మంత్రిని కలుసుకొని, ప్రభుత్వం యిటువంటి చర్యలు తీసుకోవడానికి ప్రధాని అంగీక

జెక్ విద్యార్థుల ఆందోళన విరమణ

ప్రాగ్, నవంబరు 22

చెకోస్లొవేకియా విద్యార్థులు గత మూడు రోజులుగా జరుపుతున్న బైఠాయింపు సమ్మెలను విరమించాలని గత రాత్రి నిర్ణయించారని కమ్యూనిస్టుపార్టీ పత్రిక రుద్ప్రావో తెలియజేసింది.

సమ్మె విరమణ చేయాలని విద్యార్థి కార్యాచరణ కమిటీ నిన్న మధ్యాహ్నం నిశ్చయించింది.

డాక్టరుగా వుండండి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని యం. హెచ్. డి. డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి

Hind Homoeopathic College,
(V. A. H.) Sonepat, Haryana.

ఏజెంట్లు కావలెను

మంచి కమీషన్ పద్ధతిని మూ పెర్లిన్ పర్సులకు, మాటింగ్స్‌కు, కాలువలకు, బుష్ షర్టులకు క్లాక్ ఏజెంట్లు కావలెను.

ఉచిత కాంప్లీట్‌కు వ్రాయండి:

CHEAP TEXTILES
LUDHIANA-1.

సి.పి డబ్ల్యు.డి. మద్రాసు

ఈ క్రింది ప్రదేశములలో సెంట్రల్ పేర్ హౌసిల యొక్క వాటర్‌బవుండ్ మెకానెమ్ రోడ్లపైనబిటుమన్ పెయింటింగ్ చేయుటకు సీల్డు అయిటమ్ రేటు టెండర్లు భారత ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్‌స్టోరేజి డివిజన్, సి. పి. డబ్ల్యు. డి. 35 హడోస్ రోడ్, నుంగంబాకం, మద్రాసు-6 వారిచే 29-11-1968 లేదీ వరకు కోరబడుచున్నవి. అందరా విలువ ఆయా అయిటముల కెదురుగా చూపబడింది

1.	తాడేపల్లి గూడెం	రు. 43,248
2.	రాజమండ్రి	రు. 30,981
3.	గుడివాడ	రు. 29,143
4.	వట్లమూరి	రు. 30,660
5.	నిడదవోలు	రు. 43,731

పెద్దదరు ఫారములు 28-11-68 తేదీ వరకు ఒక్కొక్క పనికి రు. 5-18 వంతున చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు 18-11-68 మరియు 20-11-68 తేదీ గల ఇండియన్ ట్రేడ్‌జర్నల్స్‌లో చూడవచ్చును.

davp 635 (724)/68

23-11-68 నుండి

ఉదయం ఆటతో ప్రారంభం!

నవరంగ్ - విజయవాడ

ఆదివారం కూడా ఉదయం ఆటకలదు.
రోజూ 3 ఆటలు

ఆధునిక ప్రపంచంలో
అత్యాధునిక పద్ధతిలో
విచిత్రమైన బ్యాంకు దోపిడీ!

బంగారు
బ్యాంకు దోపిడీ
(కలర్)

అతి త్వరలో విడుదల!

Electra One.
Invasion of Astro Monster
Study in Terror
The Great Diamond Robbery
Dr. Goldfoot & The Girl Bombs

నయా కానూన్

వైజయంతిమాల, అశోకకుమార్

—టి. ఎస్. విక్టర్స్ రిలీజ్

రాష్ట్రానికి రుమేనియా ట్రాక్టర్లు

హైద్రాబాద్, నవంబరు 22

రుమేనియా సోషలిస్టు రిపబ్లిక్ నుండి 500 ట్రాక్టర్లను దిగుమతి చేసుకునే ఒప్పందంపై సంతకం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ ఎగ్రిశ్రమలసంస్థ నిర్ణయించుకొన్నది. ఈ ట్రాక్టర్లు 1969 ఫిబ్రవరి నాటికి రాష్ట్ర రాజధానికి చేరగలవని భావించబడుతున్నది.

ఈ ట్రాక్టర్లకు అవసరమయ్యే విడి భాగాలను హైద్రాబాద్‌లో సమకూర్చుతారు. వ్యవసాయ పరిశ్రమల సంస్థ తనకు అవసరమైన ట్రాక్టర్లను వుంచుకొని మిగతా వాటిని యితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని రైతాంగానికి 1967 లో కనీసం 1500 ట్రాక్టర్లనయినా అందజేయాలని ఆ సంస్థ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

వ్యవసాయశాఖ వద్దగల బుల్‌డోజర్లు తదితర సామగ్రిని తమకు బదిలీ చేయవలసిందిగా ఆ సంస్థ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

వ్యవసాయ యంత్ర పరికరాలను అద్దెకొనుగోలు పద్ధతిపై వ్యవసాయదారులకు అందజేసే ఏర్పాట్లు జరిగాయి

ఈ సంస్థకు అధికారయుతమైన పెట్టుబడి రు. 4 కోట్లుపుండాలనీ, కోటి రూపాయలను ఈఏడాదిపెట్టుబడికిచేర్చాలని నిర్ణయించింది.

సామగ్రి కొనుగోలుకు, రైతులకు అద్దెకొనుగోలు పద్ధతిపై సామగ్రి సరఫరాకు వీలుగా రుణసహాయం కొరకు వ్యవసాయ పారిశ్రామిక సంస్థ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంకు, వ్యవసాయ ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరిగింది.

దుర్భిక్ష పరిస్థితి నెలకొన్న దృష్ట్యా గట్టి రాతి ప్రదేశాలలో సయితం అన్ని అంగుళాల కైవారంతో 200 అంగుళాల లోతువరకు అతి త్వరగా త్రవ్వగల అయిదు డ్రిల్లింగ్ యంత్రాలను ఈ సంస్థ సంపాదించింది.

గట్టి రాతి ప్రదేశాలలో 4 అంగుళాల కైవారంలో 150 అడుగులలోతువరకు త్రవ్వే రెండుహార్స్ పైనర్ డ్రిల్లింగ్ యంత్రాలను వీహారు ప్రభుత్వంనుంచి ఈసంస్థ కొనుగోలు చేసింది. మరి మూడు డ్రిల్లింగ్ యంత్రాలను పంజాబ్ ప్రభుత్వం నుంచి లేవడానికి ఏర్పాట్లు జరుగుచున్నాయి.

మూడు కొత్త డ్రిల్లింగ్ యంత్రాలు, ఏడు యంత్రాల విడిభాగాలు బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకొనడానికి లైసెన్సులు జారీ చేసేందుకు ఈ సంస్థ అంగీకరించింది.

50 రోటరీ రిగ్‌లను సరఫరా చేయడానికి ఈ సంస్థ పెండర్లు పిలిచింది. వచ్చిన పెండర్లు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నవి.

అదు 'లాంగ్‌యియర్ డిర్స్' ప్రస్తుతం అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. ఇవిగాక 13 డ్రిల్లింగ్ రిగ్‌లు - వీటిలో నాలుగు మామూలు ప్రాంతాలలోను, తొమ్మిది గట్టి రాతి ప్రదేశాలలో వినియోగానికి సంబంధించిన-భారత భూగర్భ పరిశోధన శాఖవారు అప్పుగా ఇచ్చారు. ఈ తొమ్మిది డ్రిల్లింగ్ రిగ్‌లు 'డైమండ్‌రిగ్స్' అని, ఇవి మందకొడిగా పనిచేయడమే గాక భూగర్భ జలాశాఖకు వెలికి తీయడానికి ఉపయోగకరమైనవి కావని పేర్కొనబడింది.

ప్రస్తుతం వ్యవసాయశాఖ వారివద్ద 32 డ్రిల్లింగ్ యంత్రాలు ఉన్నవి. వీటిలో అధిక భాగం మందకొడిగా పనిచేసే బటువంటివి. ఇరిగేషన్ శాఖవద్ద ఎనిమిది డ్రిల్లింగ్ యంత్రాలు ఉన్నవి. ఇవి చిత్తడి నేలలోమాత్రమే పనిచేయగలవు.

రాష్ట్ర వ్యవసాయశాఖవారు గట్టి రాతి ప్రదేశంలో త్రవ్వగల రెండు డ్రిల్లింగ్ యంత్రాలను కొనుగోలు చేశారు. ఈ శాఖ వద్ద ప్రస్తుతం 28 డ్రిల్లింగ్ యంత్రాలు వున్నవి. ఇవి ఒకటిన్నర అంగుళాల కైవారంలో 60 నుంచి 70 అడుగులలోతు త్రవ్వగలవు ఈరకండ్రిల్లింగ్‌యంత్రాలనుకైతులు కొనుగోలు చేసుకొనడానికి వ్యవసాయ పారిశ్రామికసంస్థ ఋణ సౌకర్యాలు కలిగించడం ద్వారా ప్రోత్సహిస్తున్నది. ఈ సంస్థ ఈరకం యంత్రాలు కనీసం 50 వరకైనా తన స్వంతానికి అట్టి పెట్టుకు టుంది. వేసవి ప్రారంభానికి ముందే త్రవ్వకం పనులు జరిపి ఏడేడావులలో నీరు అధికంగా లభించే అవకాశం వుంటుందని, అయితే ఈ త్రవ్వకం ద్వారా లభించిన నీరు వేసవి కాలం ముగిసే వరకు సరిపోవచ్చునని భావించబడుతున్నది. అందుచేత వ్యవసాయ పారిశ్రామిక సంస్థ 1969 జనవరిలోను, ఆ తర్వాత త్రవ్వకం కార్యక్రమాలను ముమ్మరంగా సాగిస్తుంది.

మొదటి 9 మాసాల్లో భారత ఎగుమతులు 8 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 21

ఈ సంవత్సరం మొదటి తొమ్మిది మాసాల్లో భారత ఎగుమతులు గత సంవత్సరం అదే కాలంలో పోల్చినట్లయితే 8 శాతం పెరిగినట్లు తెలుస్తోంది.

వాణిజ్య మంత్రిత్వ శాఖ తయారుచేసిన అంచనాల ప్రకారం యీ సంవత్సరం సెప్టెంబరులో రు. 117.85 కోట్ల ఎగుమతులు జరిగాయి. గత సంవత్సరం సెప్టెంబరులో జరిగిన ఎగుమతుల కంటే యిది రు. 8 కోట్లు ఎక్కువ.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

కమ్యూనిస్టుపార్టీకి శ్రీ రాజగోపాలరావు ఇంత ద్రోహాన్ని ఎందుకు తలపెట్టారు? పత్రికను అపవిత్ర దుర్మార్గపు చర్యకు ఎందుకు పూనుకున్నాడు? పార్టీమీద, విశాలాంధ్ర సంస్థలపైన వచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకులు సాగించే నిందా ప్రచారానికి ఎందుకు పూనుకున్నాడు?

ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనుకుంటే గత మూడు, సంవత్సరాలనుంచి సంస్థకు వ్యతిరేకంగా ఆయన సాగిస్తున్న కుట్ర, సంస్థను ఆయన స్వప్రయోజనాలకొరకు వినియోగించుకుంటున్న తీరు పరిశీలించవలసి యున్నది.

శ్రీ రాజగోపాలరావు 1956 నుండి విశాలాంధ్ర విజ్ఞానసమితి కార్యదర్శిగా వుంటూ వచ్చాడు. 1966 ఫిబ్రవరినుండి 1967 ఆగస్టు వరకు విజ్ఞానసమితి కార్యదర్శి పదవితోపాటు జనరల్ మేనేజరు బాధ్యత కూడా నిర్వహించాడు.

1962 లో ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం ఆయనను విశాలాంధ్ర పత్రికకు ప్రధాన సంపాదకుడుగా కూడా నియమించింది. కాని ప్రధాన సంపాదకుడుగా పత్రికకు చూపవలసిన శ్రద్ధగాని, చేయవలసిన అధ్యయనాన్నిగాని చేయకుండా ఆ పనిలో విఫలమయ్యాడు. ఆ కారణాన ఆయనను ప్రధాన సంపాదకులుగా తొలగించి శ్రీ వై. బలరామమూర్తిని 1964 లో పార్టీ ప్రధాన సంపాదకుడుగా నియమించింది.

శ్రీ రాజగోపాలరావు తనకిచ్చిన బాధ్యత యెడ శ్రద్ధ చూపకపోవడం, ఆఫీసుకు కూడా సరిగ్గా రాకపోవడం, పార్టీ చేతనమునపై పని చేస్తున్న కార్యకర్త అయికూడా తీసుకున్న బాధ్యతలు నిర్వహించకుండా పై పైన తిరుగుట లాంటి విషయాలు పార్టీ కమిటీలో చర్చకు వచ్చాయి.

అంతేగాకవిశాలాంధ్ర విజ్ఞానసమితి కార్యదర్శిగా వుంటూ కంచే చేను మేసినట్లు విశాలాంధ్ర డబ్బు ఎలాంటి అనుమతి లేకుండా తన సొంతానికి వాడుకున్నాడు. ఇలాంటి పరిస్థితులలో ఆయనను విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శిగా తగ్గించటం అవసరమని అలా చేయకపోతే ఆఫీసులో సక్రమమైన నైతిక ప్రమాణాలు నెలకొల్పటం సాధ్యం కాదని ప్రదేశ్ సమితి కార్యవర్గం నిర్ణయించింది.

బాధ్యతలు విస్మరించినవ్యక్తి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం, సమితి, శ్రీరాజగోపాలరావు ఆ పదవినుండి రాజీనామా చేయాలని, ఆ స్థానంలో శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ బాధ్యత తీసుకోవాలని నిర్ణయించింది. ఈ తీర్మానం ఏకగ్రీవంగా చేయడమేకాక అసమావేశంలో శ్రీరాజగోపాలరావు కూడా హాజరై ఆ ప్రతిపాదనను అంగీకరించి ఓటు చేశాడు. కాని శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ అనారోగ్య కారణాలవల్ల ఈ సంవత్సరం మేనెల వరకు ఆ బాధ్యతను స్వీకరించ లేకపోయాడు.

ఈ సంవత్సరం మే నెలలో ఆ తీర్మానాన్ని అమలుపరచుటకు విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ బాడీ సమావేశమయింది. కాని ఆశ్చర్యకరమైన విషయమేమంటే శ్రీ రాజగోపాలరావు ఆ సమావేశానికి రాకుండా మానివేశాడు. జనరల్ బాడీ ఏకగ్రీవంగా శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణను విశాలాంధ్ర సమితి కార్యదర్శిగా ఎన్నుకున్నది. విజ్ఞాన సమితి కార్యదర్శిగా తన పదవి పోతోందనే బాధకొద్దీ కో ఆపరేటివ్ సొసైటీ లిటిగెంట్ల స్థితికి దిగజారి, లిటిగెంటు బద్ధులతో తన కార్యదర్శిపదవినికొనసాగిందానికి పూనుకున్నాడు. గవర్నింగుబాడీ సభ్యులైన శ్రీ బద్దంఎల్లారెడ్డి, శ్రీ రావినుబ్బారావు గార్ల సంతకాలు పెట్టనీయకుండానే మినిట్సు పుస్తకం దాచేశాడు ఇంతేగాక విశాలాంధ్ర ప్రచురణాలయం బ్యాంకు అక్కౌంటులో వున్న 17 వేల రూపాయలు ఎవరికీ తెలియకుండా తీసుకుని వాడుకున్నాడు. ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సెక్రటేరియటు, కార్యవర్గం కోరినా మినిట్సుబుక్ తీసుకురానూ లేదు. ఇతర గవర్నింగ్‌బాడీ సభ్యులచే సంతకాలు పెట్టనీయనూలేదు. 17 వేల డబ్బు ఎందుకు తీసుకున్నావంటే కంటి సాక్షులు చెప్పాడు.

తాటిచెట్టు ఎక్కింది దూడ మేతకా?

తాడిచెట్టుఎందుకు ఎక్కావంటే దూడమేత కన్నట్లు ఎవరో డబ్బు తీసుకుంటారని తాను ఆ డబ్బు బ్యాంకునుండి తీసుకున్నానన్నాడు. బ్యాంకు అక్కౌంటు తనపేర నున్నది. చెక్కుబుక్కు తనవద్ద నున్నది. అలాంటి పరిస్థితులలో తన సంతకంలేకుండా, తాను చెక్కు ఇవ్వకుండా ఎవరూ డబ్బు బ్యాంకు నుండి తీయరేకు.

అసలు విషయమేమంటే మినిట్సుబుక్ దాచివేసి. బ్యాంకు నుండి 17 వేలు తీసుకుని తనను కార్యదర్శిగా కొనసాగిస్తే సంతకాలు చేయిస్తానన్నాడు. తనను కార్యదర్శిగా కొనసాగిస్తేనే 17 వేలు ఇస్తానన్నాడు. తని పదవి నిలుపుకోవడం కోసం లిటిగెంటు ఎత్తుగడలు అవలంబించినా, సంస్థ డబ్బును స్వంత ప్రయోజనాలకు వినియోగించుకున్నా క్షమించదనే అనాడే పార్టీ నుండి విజ్ఞాన సమితి నుండి బహిష్కరించవలసింది.

కాని విశాలాంధ్ర విజ్ఞానసమితిఅధీనంలోని దినపత్రిక, ప్రెస్సు, ప్రచురణాలయాలు నడుపుతున్న వ్యవహారాలకు నష్టం వస్తుందనీ, ఆ ఆస్తులను ఈ లిటిగెంటు నుండి రక్షించిన తరువాత ఏ చర్యనయినా తీసుకో వచ్చునని వుద్దేశ్యంతో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం వెనుకకు తగ్గింది.

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణను కార్యదర్శి పదవికి రాజీనామా చేయించి తిరిగి శ్రీ రాజగోపాలరావును కార్యదర్శిగా వుండడానికి అంగీకరించింది.

విద్రోహం నుండి రక్షించేందుకు చర్యలు

కాని ఇంతద్రోహం తలపెట్టిన శ్రీ రాజగోపాలరావు అన్ని అధికారాలుగల కార్యదర్శిగా వుంటే సంస్థకు ప్రమాదం వస్తుందని సంస్థ నిబంధనావళిలో మార్పు తీసుకురాబడింది. విశాలాంధ్ర విజ్ఞాన సమితికి కార్యదర్శితోపాటు ఒక అధ్యక్షుడు, కోశాధికారి వుండాలని నిర్ణయించబడింది. శ్రీ తమ్మారెడ్డిసత్యనారాయణనుఅధ్యక్షుడుగానూ, శ్రీ చలసాని వాసుదేవరావును కోశాధికారి వర్గమూసమావేశమై రాజగోపాలరావువర్గాను ఖండించాయి, ఆయనపై శిక్షణాచర్య తీసుకోవాలని తీర్మానించాయి. పట్టణంలోని పార్టీ సభ్యులు శ్రీ రాజగోపాలరావు విశాలాంధ్ర సంస్థకు వ్యతిరేకంగా చేస్తున్న చర్యలు విని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి పరిస్థితులలో శ్రీరాజగోపాలరావు తిరిగిపార్టీ చెప్పినట్లు అంగీకరిస్తానని కబురు పంపాడు.

పార్టీ చెప్పిన ప్రకారం నడచుకుంటానని, విశాలాంధ్ర, ప్రతిభ పార్టీకి అప్పగించుతానని, విశాలాంధ్ర విజ్ఞానసమితి కార్యదర్శి పదవికి కూడా రాజీనామా ఇస్తానని అంగీకరించాడు.

మరునాడు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ముందుకువచ్చి ఒక్క ప్రతిభ విషయం మినహా, మిగతా వాటికి అంగీకరించి సంతకాలు పెట్టాడు. ప్రతిభ తన కివ్వమని బేరం పెట్టాడు. పార్టీ ఆస్తిలో వాటా యివ్వమని అడగడంలోనే రాజగోపాలరావు చైతన్యంలో ఏ మాత్రం కమ్యూనిస్టు భావాలు మిగిలాయో అర్థమవుతుంది. ప్రతిభతోసహా అన్నీ పార్టీకి సంబంధించిన ఆస్తులనీ, భాగాలు పంచుకోడానికి వ్యాపారవాటాలు కావనీ, పార్టీకి చెందిన వాటినన్నిటినీ తిరిగి పార్టీకి ఇచ్చి వేయాలనీ కార్యవర్గం చెప్పింది.

మరునాడు ప్రతిభ ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్‌గా కూడా రాజీనామాఇచ్చాడు. ఒకప్రక్క యివి చేస్తూనే మరొక ప్రక్క 'జ్వాల' వార పత్రికలో పార్టీకి వ్యతిరేకంగా అనేక నిందా ప్రచారాలతో ఒక వ్యాఖ్యానాన్ని వ్రాయించాడు. ఆ విషయాన్ని ఆయనే ఖండించాలని పార్టీ కోరింది. పార్టీయే దానికి సమాధానం ఇవ్వడం మంచిదని ఆయన కోరడంతో విశాలాంధ్రలో ఆ వ్యాఖ్యానాన్ని ఖండించుతూ పార్టీ ప్రతినిధి ఒకరు ప్రకటన ఇచ్చాడు.

సరికొత్త రూపంలో మరొక కుట్ర

మరల అక్టోబరు 30 వ తేదీన శ్రీ రాజగోపాలరావు తన నివాసస్థానంలో బయటకు వచ్చాడు, పత్రికా ప్రతినిధుల సమావేశంజరిపి పార్టీపై బిందాపూర్వకమైన ప్రకటన ఇచ్చాడు. విశాలాంధ్ర తన స్వంతఆస్తి బయట పత్రికను నడిపిస్తుంది చేస్తున్నానని ప్రకటించాడు. పత్రిక అచ్చువేయడానికి వీలులేదని జనరల్ మేనేజరుకు, జిల్లాకలెక్టరుకు తంతులు పంపాడు. సివిల్‌కోర్టుకు వెళ్లి నవంబరు 1 వ తేదీ పత్రిక ప్రచురణను అనివేసే ఇంజక్షను పొందాడు. ఆ విధంగా గ్రామపీపుల వాణిని 4 రోజుల పాటు అణచివేయగలిగాడు.

కమ్యూనిస్టుపార్టీకి, విశాలాంధ్ర సంస్థలకు ఇంత ద్రోహంచేసి, తనలో ఇంత కుళ్ళుపెట్టుకుని పార్టీ నాయకత్వంలో కుళ్ళు వుందంటూ పత్రికా ప్రకటనలు చేస్తున్నాడు.

బాధ్యత నుండి తప్పించుకొనేందుకు ఇతరులపై ఆరోపణలు

తాను విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి, జనరల్ మేనేజరు పదవులు నిర్వహించిన కాలంలోనే సంస్థలో ఈ కుళ్ళు ప్రవేశించింది. సంస్థ అత్యున్నత స్థానంలో వున్న వ్యక్తి ప్రవర్తన అనుమానాస్పదమైనదిగా వున్నప్పుడూ, అసమర్థత రుజువైనప్పుడూ దానిచాటున క్రింది స్థాయిలో దుచారా, దుర్వినియోగాలు జరగటంలో విశేషం లేదు. అయనే కార్యదర్శిగావుంటూ, అయనే జనరల్ మేనేజరుగా సర్వాధికారిగావుంటూ ఎవరో లెక్కలు రాయించలేదని, ఆడిట్ చేయించలేదని, బ్యాలన్సు షీట్సు ఇవ్వలేదని రోజుకు అవాకులు, చవాకులు ఎక్కుతున్నాడు. ఇవన్నీ చేయించ వలసిన బాధ్యత తనదే అయినా సక్రమంగా లెక్కలు వ్రాయిస్తే తన బండారం బయటపడుతుందని దీన్ని ఈ మూడేళ్ళుగా దాటవేసినట్లు అర్థమవుతుంది ఇలాంటి పరిస్థితి తీసుకు వచ్చినందుకు శ్రీ రాజగోపాలరావు పార్టీకి, ప్రజలకు సమాధానం చెప్పుకోవాలి.

తన కుళ్ళును కప్పిపెట్టుకోవటానికి తనకు పార్టీతో రాజకీయ భేదాభిప్రాయాలున్నట్లు ప్రకటనలు చేస్తున్నాడు. రాజకీయ సిద్ధాంత సమస్యలపై పార్టీ కమిటీల్లో చర్చల సమయాల్లో ఒక నిర్దిష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేసిన సందర్భాలుగాని, పార్లాన్న సందర్భాలుగాని బహుస్వల్పం. తానేదో రాజకీయ పోరాటం పార్టీలో జరిపినట్లు సాయపెట్టుకోవటం వాస్తవ విరుద్ధం. గన్నవరం ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసును బలపరిచిందని ఎచ్చి అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నాడు.

శ్రీ రాజగోపాలరావును పార్టీనుండి బహిష్కరించడానికి, విశాలాంధ్ర విజ్ఞాన సమితినుండి బహిష్కరించడానికి రాజకీయాలతోఏట్టిసంబంధంలేదు. ఈనాడుతనకు రాజకీయ భేదాభిప్రాయాలున్నట్లు చేసే ప్రకటనలు పట్టిమోసపు ప్రకటనలు మినహా వేరు కాదు

ఇది రాజకీయాలా?

విశాలాంధ్ర విజ్ఞాన సమితికి సంబంధించిన మినిట్సుబుక్ బోయించి చెప్పి రహస్యంగా దాచివేయడం రాజకీయాలా?

విశాలాంధ్ర విజ్ఞానసమితి కార్యదర్శిగా వుంటూ 20 వేలపైగా ప్రజల త్యాగాలచే కూడబెట్టిన డబ్బును మ్రింగివేయడం రాజకీయాలా?

విశాలాంధ్ర ప్రచురణాలయం బిల్డింగు అద్దె అగ్రిమెంటు ఇంటి యజమానినుండి తనపేర స్వంత వ్యాపారంకని వ్రాయించుకుని దానిని సంస్థకు లేకుండా చేయాలని కుట్ర చేయడం రాజకీయాలా?

ఆనాడు ప్రతిభను పార్టీకి అప్పగిస్తానని అంగీకరించి దరఖాస్తుపై సంతకం చేసి గూడా ఈ నాటికీ జిల్లా కలెక్టరు ముందు సంతకం పెట్టకుండా తప్పుకోవటం రాజకీయాలా?

పార్టీ నమ్మి తన పేరపెట్టిన ఆస్తులు తనవని చెప్పుకోవడం రాజకీయాలా?

ఇవి రాజకీయాలూకావు. రాజకీయ అభిప్రాయభేదాలూ కాదు. ఇది నమ్మకద్రోహం. వంచన. ఇంతకన్నా శ్రీరాజగోపాలరావుచేసిన దురంతాన్ని మరో మాటల్లో చెప్పలేము.

అందుచేతనే శ్రీ రాజగోపాలరావు పార్టీ నుండి విశాలాంధ్ర విజ్ఞాన సమితి నుండి బహిష్కరించబడ్డాడు.

పార్టీ సభ్యుడు, శ్రేయోభిలాషులు పార్టీకి వ్యతిరేకంగా శ్రీ రాజగోపాలరావు చేసిన, చేస్తున్నకుట్రలు గమనించి అతని నిజస్వరూపాన్ని గుర్తించవలసిందిగా ప్రదేశ్ సెక్రటేరియట్ కోరుతున్నది.

ఈ బిలిగెంటునుండి పార్టీయొక్క సంస్థలను కాపాడటానికి నడుం కట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది.

పార్టీనుంచిపోయి వచ్చి కమ్యూనిస్టువ్యతిరేకులు సాగించే నీచ ప్రచారాన్ని శ్రీ రాజగోపాలరావు సాగిస్తున్నాడు. కమ్యూనిస్టు ఉద్యమంపుట్టినప్పటినుండీసామ్రాజ్యవాదులు, గుత్త పెట్టుబడిదారులు మాస్కో' బంగారం' కమ్యూనిస్టుపార్టీలకు వస్తున్నదని ప్రచారం సాగిస్తున్నారు. ఆ సామ్రాజ్యవాదుల ఏజంట్లకోవలోనే శ్రీ రాజగోపాలరావు ఈ నాడు ప్రచారం సాగిస్తున్నాడు. కష్టజీవులపై ఆధారపడి, వారి త్యాగాలపై ఆధారపడి కమ్యూనిస్టు పార్టీ నిర్మింపబడింది. దానికి నిధులు కూడా శ్రమజీవులే ఇస్తున్నారు. కాని శ్రీ రాజగోపాలరావు కమ్యూనిస్టుపార్టీపై సామ్రాజ్యవాదులూ, వారి అనుయాయులూ సాగించే దుర్మార్గప్రచారానికి పూనుకున్నాడు.

కమ్యూనిస్టు ఉద్యమంలోని ఒడుదుడుకుల ఆసరాతో విద్రోహం

పార్లమెంటరీ కార్యకలాపాల వల్లనూ, పార్టీలో చీలికలతో వచ్చిన సాంకేతిక ఒడుదుడుకులను ఆసరాచేసుకుని ప్రవేశించిన అవలక్షణాల పరాకాష్ఠకు స్వరూపం శ్రీ రాజగోపాలరావు. పార్టీ నిర్మాణంలోగాని, ప్రజా ఉద్యమాలతోగాని ఇచ్చిన ఏ బాధ్యతనూ శ్రద్ధతో నిర్వహించక పైపైన తిరుగుతూ, పార్టీలోను విశాలాంధ్ర సంస్థలోనూ గిలహాలాం నుపయోగించుకుని పైవర్గాల వారి పరిచయాలకు, స్నేహాలకు పెనుగులాడుతూ కాలంగడిపే అలవాటుల్లో పడ్డాడు. ఈ అవలక్షణాలు ప్రవేశించిన తర్వాత జరిగే పరిణామమే రాజ ఉదంతం.

పార్టీ నాయకత్వ కమిటీలలోనూ, పార్టీ మొత్తం అన్ని స్థాయిల్లోనూ నిరంతరం నిఘా చూపెట్టకపోతే, ఎప్పటికప్పుడు సరిచేయటానికి పూనుకోకపోతే ఎలాంటి నష్టాలకు గురికావలసి వస్తుందో ఈ ఘటన నుండి పార్టీ తగిన గుణపాఠం తీసుకోవలసి వుంది.

ఒక వ్యక్తికి ఇలాంటి హద్దులేని అధికారాలివ్వడం మూలంగానే పార్టీ సమిష్టి నిర్ణయాలను, గూడా భారతు చేయకుండా ఎదురు తిరిగితే ప్రమాదం ఎలా వుంటుందో అర్థమవుతుంది. పార్టీ సంస్థలపై వ్యక్తులు కాక సమిష్టి అజమాయిషీ అవసరం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది.

ఈ విషయాలపై ప్రదేశ్ కౌన్సిల్ పరిచించి తగిన గుణపాఠాలు తీసుకుంటుందని హామీ యిస్తున్నాం.

శ్రీ రాజగోపాలరావు చేస్తున్న అసత్య అసత్య ప్రచారాన్ని పార్టీకి ఇంతకాలం అండగా నిలిచిన ప్రజానీకం అర్థం చేసుకుంటారని విశ్వసిస్తున్నాం.

బొంబాయిలో ప్రదర్శనలు

ఎల్. ఐ. సి ఉద్యోగులచే

బొంబాయి, నవంబరు 21

జీవిత బీమా కార్పొరేషన్ ఉద్యోగులు, డిసెంబరు 5 వ తేదీనుండి ప్రారంభించనున్న నిరవధిక సమ్మెపై దృష్టిని కేంద్రీకరించజేసేందుకై, నేటి ఉదయం, సాయంత్రం, యిక్కడి ప్రదర్శనలు జరిగాయి.

బ్యాంకు ఉద్యోగులకు కూడా సంఘీభావంగా ఈ ప్రదర్శన జరిగింది

దక్షిణబొంబాయిలోని చర్చిగేటు దగ్గరనుండి 100 మంది పురుషులు, స్త్రీలు, స్టేషన్లు పుచ్చుకొని యీ ప్రదర్శనను ప్రారంభించారు.

జాతీయ వ్యతిరేక సెక్షన్ 38 ఎ. డి సమ్మెహక్కు తదితరు సమస్యలపై నినాదాలిచ్చారు.

లాటరీలపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 21

రాష్ట్రాలు లాటరీలను నిర్వహించడంవల్ల లోకసభలో నేడు ఎలుపురు సభ్యులు విమర్శించారు.

లాటరీలు నిర్వహించడం అంటే పేద వారిని లూటీచేయడం దోపిడీ చేయడమేనని అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకంగా సంస్థలు బొంగులాటరీ టిక్కెట్లను అమ్ముతున్నాయనీ, డబ్బు దుర్వినియోగ పరుస్తున్నారా? లేదా? అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. సి. పర్మ ప్రశ్నించారు.

జూదంగా మారిన యీ లాటరీలపై తగు చర్యలు తీసుకుంటారా లేదా అని అన్నారు.

కొన్ని రాష్ట్రాలు లాటరీలు నిర్వహిస్తుండగా మరికొన్ని నిర్వహించకుండా వుండగా, ఒకే రకమైన విధానాన్ని కేంద్రం ఎందుకు అనుసరించవదని శ్రీ ఆర్. కె. అమీన్ అడిగారు.

శ్రీ రంగా ప్రశ్నకు మంత్రి శ్రీ శుక్లా సమాధానం చెబుతూ లాటరీలు నిర్వహించాలని కేంద్రం భావించబడంలేదని అన్నారు.

పంజాబ్‌లో జరిగిన దుర్వినియోగంపై ప్రభుత్వం చర్యతీసుకుపున్నదనిఅన్నారు.

1970 నాటికి మొదటి భారత ఉపగ్రహం

న్యూఢిల్లీ నవంబరు 21

30 కిలోమీటర్ల ఎత్తుకు పంపగలిగిన రాకెట్లను స్వయంగా తయారు చెయ్యగలిగిన దశలో భారతదేశం నేడున్నదనీ, 1970 నాటికి మొదటి అంతరిక్ష ఉపగ్రహాన్ని భారత్ తయారు చెయ్యగలదనీ, భారత అంతరిక్ష పరిశోధన సంఘాధ్యక్షులు శ్రీ విక్రమ్ సారాభాయ్ చెప్పారు.

తిరువనంతపురం సమీపంలోని తుంబా రాకెట్ కేంద్రంనుండి భారత్ మొదటి రాకెట్ ప్రయోగపు అయిదవ వార్షికోత్సవం సందర్భంగా ఆకాశవాణి విలేకరితో మాట్లాడుతూ ఆయన యీ విషయం చెప్పారు.

కట్టడపు పనుల అభివృద్ధికి మా సహాయము...



కట్టడపు పనుల కొరకు యంత్రములను కొనునప్పుడు "కర్లోన్స్కర్" హామీ శ్రేష్ఠమైన యంత్రములనే కోరండి

తార్ మిక్సర్స్,
కాంక్రీట్ మిక్సర్స్,
రోడ్ రోలర్స్,
స్టోన్ క్రషర్స్,
కంప్రెసర్స్,
డ్రిల్లింగ్ రిగ్స్,
జనరేటర్స్ మరియు